بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu) వార పత్రిక

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి **7**
సంచిక **3**
వార్షిక చందా 575/-రూ॥

**20 జనవరి, 2022 క్రీ. శ.    20 సులహ్, 1401 హి. శ.**
**16 జమాది ఉస్సాని 1443 హి. ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلۡ لِّمَنۡ مَّا فِی السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ قُلۡ لِّلّٰہِ ؕ کَتَبَ عَلٰی نَفۡسِہِ الرَّحۡمَۃَ ؕ لَیَجۡمَعَنَّکُمۡ اِلٰی یَوۡمِ الۡقِیٰمَۃِ لَا رَیۡبَ فِیۡہِ ؕ اَلَّذِیۡنَ خَسِرُوۡۤا اَنۡفُسَہُمۡ فَہُمۡ لَا یُؤۡمِنُوۡنَ (الانعام:13)

అనువాదం: భూమ్యాకాశముల యందున్న దంతయు ఎవరిది? అని అడుగుము. ఇట్లనుము. అల్లాహ్‌దే. అతడు తనపై అనుగ్రహమును కర్తవ్యముగా చేసికొని యున్నాడు. అతడు తప్పక మిమ్ములను ధర్మనిర్ణయ దినము వరకు ప్రోగు చేయుచు పోవును. ఇందులో సందేహము లేదు. తమను తాము నష్టపరచుకొనిన వారు విశ్వసించరు. **(అన్ఆమ్: 13)**

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలు చేసిన యుద్ధాలు ఇస్లాం ధర్మమును బలవంతంగా వ్యాపింపజేయడం కోసం కాదని, అవి కేవలం శిక్షించడం కోసం చేసినవని ఎంతో స్పష్టముగా తెలుస్తున్నది.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

మతం విషయంలో ఎలాంటి బలవంతం లేదని పవిత్ర ఖుర్ఆన్ పదే పదే తెల్పుచున్నది. అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ప్రజలు చేసిన యుద్ధాలు ఇస్లాం ధర్మమును బలవంతంగా వ్యాపింపజేయడం కోసం కాదని, అవి కేవలం శిక్షించడం కోసం చేసినవని ఎంతో స్పష్టముగా తెలుస్తున్నది. అనగా ఎవరైతే ముసల్మానుల అంతం చేయాలని చూశారో, ఎవరైతే వారిని తమ ప్రాంతాల నుండి వెళ్ళగొట్టాలని చూశారో, ఎవరైతే వారిపై దౌర్జన్యం చేశారో వారిని శిక్షించడం కోసం ఆ యుద్ధాలు చేయబడ్డాయి. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. ఉజిన లిల్లజీన యుఖాతిలూన బి అన్నహుం జులిమూ వ ఇన్నల్లాహా అలా నస్రిహిం లఖదీర్ (హజ్: 40) అనగా ముసల్మానులతో అవిశ్వాసులు యుద్ధం చేస్తున్నందున వారు పీడుతులైనారు. అందుకే వారికి ప్రతియుద్ధం చేయమని అనుమతి నివ్వడం జరిగింది. వారికి సహాయ సహకారాలను అందించుటకు దేవుడు స్వరశక్తిమంతుడు. కవున వారు చేసిన యుద్ధాలు ప్రతిదాడులు మాత్రమే. అనగా ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయాలని ఎవరైతే ముందుకు వచ్చారో లేదా తమ తమ ప్రాంతాలలో ఇస్లాం వ్యాపించకుండా కౄరత్వంతో అడ్డుకున్నారో వారి నుండి తమను తాము రక్షించుకోవడం కోసం లేదా స్వాభిమానంగా మరియు తాము ఉంటున్న ప్రాంతములో స్వేచ్చను కల్పించుకోవడం కోసం యుద్ధాలు చేశారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి పవిత్ర ఖలీఫాలు కూడ ఈ మూడు షరతులతో కాకుండా మరే అంశం కోసం యుద్ధాలు చేయలేదు. ఒక విధముగా చెప్పదలచినచో అన్యజాతుల చేతిలో ముసల్మానులు భరించినంత దౌర్జన్యాన్ని మరే జాతి కూడ భరించలేదు. అలాంటప్పుడు ఈసా మసీహ్ మరియు మహ్దీలు వచ్చి రాగానే కనీసం దైవ గ్రంథాలు పొందిన ప్రజల నుండి జిజియా కూడ స్వీకరించకుండా ప్రజలను హతమార్చు కార్యక్రమమును ఎలా ప్రారంభించెదరు?. అదే విధముగా హత్తా యుఉతుల్ జిజియతు అన్ య్యదివ్వహుం సాఘిరీన్ (తౌబహ్: 29)అను సూక్తిని ఏ విధముగా రద్దు చేయుదురు. వచ్చిరాగానే ఖుర్ఆన్ సూక్తులను రద్దుచేయు వీరు ఏ విధముగా ఇస్లాం ధర్మ సహాయకులుగా పిలువబడుతారు. నిజానికి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ ఈ సూక్తులు రద్దు చేయబడలేదు. ఈ స్థాయి మేరకు పోరాటం నిర్వహించిన కూడ ఖత్మేనబువ్వత్‌కు ఎలాంటి హాని జరుగదా?. నేటికి 1300ల సంవత్సరాలు గడిచిపోయాయి. ఒకవైపు ఇస్లాం 73 వర్గాలలో అంతర్గతముగా చీలిపోయింది. కావున స్వచ్ఛమైన మసీహ్ ఆధారాలను చూపు ప్రజల హృదయాలను గెలుచుకోవాలి గాని ఖడ్గాలతో కాదు. ఖచ్చితమైన, సత్యమైన సాక్ష్యాలతో క్రైస్తవ సిద్ధాంతాలను రూపుమాపాలి గాని బంగారం, వెండి, రాగి, కర్రలతో చేయబడిన సిలువలను ముక్కలు చేస్తూ తరుగుతూ కాదు. ఒకవేళ మీరు దౌర్జన్యం చేసినచో మీరు చేయునట్టి దౌర్జన్యమే మీ వద్ద ఎలాంటి సత్య నిదర్శనం లేదని చెప్పడానికి ఒక పెద్ద సాక్ష్యం అవుతుంది. అజ్ఞానులు, దుష్ట స్వభావులు మాత్రమే ఆధారాలు లేని సమయంలో ఖడ్గము లేదా తుపాకిని చేత పట్టుకొనుటకు ప్రయత్నిస్తారు. ఇతర మార్గాల ద్వారా గాకుండా కేవలం ఖడ్గసహాయంతో వ్యాపించునట్టి ధర్మము అసలైన దైవ ధర్మము కాదని నేను పదే పదే తెల్పుచున్నాను. ఒకంటవేళ మీరు ఇలాంటి జిహాద్‌ను వీడకుండా, కేవలం కోపతాపాలకు గురై సత్య ప్రియులను దజ్జాల్, ముల్‌హిద్ అని నామకరణం చేస్తున్నచో మేము ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్, లా అబుదూ మా తఅబుదూన్ (కాఫిరూన్:2-3) అనే రెండు పదాలతో మా ప్రసంగాన్ని ముగిస్తాము. అంతర్గత కలహాలు, విభేదాలు గల ఈ కాలంలో మీ నామ మాత్రపు మసీహ్ మరియు మహ్ది ఎవరెవరిని ఖడ్గముతలో సంహరించును. సున్నీల దృష్టిలో షియ్యాలు ఖడ్గముతో సంహరించుటకు అర్హులు కారా? షియ్యా ల దృష్టిలో సున్నీలు ఖడ్గముతో సంహరించుటకు, వినాశం చేయుటకు అర్హులు కారా? ఇలా మీ వర్గీయులే మీ సిద్ధాంతాల ప్రకారం శిక్షించుటకు అర్హులైనచో మీరు ఎవరెవరితో జిహాద్ చేయుదురు?. కాని దేవునికి ఖడ్గము అవసరం లేదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకోండి. అతడు తన ధర్మాన్ని ఆకాశ సంకేతాల ద్వారా భూమండలంపై వ్యాపింపజేయును. అతనినెవరు అడ్డుకోలేరు. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఇకపై ఈసా ఎన్నడు అవతరించడు. ఎందుకనగా అతడు ఫలమ్మ తవఫ్ఫైతని అని ప్రళయ దినమున స్వీకరించు ఈ సూక్తిలోనే తాను ఎంతో స్పష్టముగా మరల ఈ ప్రపంచానికి రానని అంగీకరించినట్లు తెలుస్తున్నది. అందుకే క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో తనకు తెలియదని ప్రళయ దినమున సమాధానమిచ్చును. ఒకవేళ వారు మరల ప్రపంచానికి వచ్చినచో క్రైస్తవులు ఎలా మార్గ భ్రష్టులైనారో నాకు తెలియదని ఎందుకు సమాధానం ఇచ్చెదరు?.కావున తాను మరల ఈ ప్రపంచానికి వెళ్ళలేదని వారు ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా సమాధానమిచ్చిరి. ఒకవేళ వారు ప్రళయ దినము కంటే ముందే మరల ఈ ప్రపంచానికి వచ్చినచో, వారు 40 సంవత్సరాలు జీవించి యున్నచో క్రైస్తవుల గురించి నాకు ఏమి తెలియదని వారు అబద్ధం పలుకుదురు అన్నమాట!. ...... ఎందుకు అబద్ధం పలుకుదురు?........ శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి గలదు అనునదే సత్యం.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1632) హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు:రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా చుట్టు ప్రదక్షణలు చేశారు. ఆ సమయంలో హుజూర్ (స) ఒంటెపై కూర్చొని ఉన్నారు. హుజూర్ (స) హజారే అస్వద్ వద్దకు వచ్చిన ప్రతి సారి తమ చేతిలో ఉన్నటు వంటి ఒక వస్తువును దానివైపు చూపుతూ అల్లాహ్ అక్బర్ అని పలికేవారు.

హజ్రత్ సయ్యద్ జైనులాబిదీన్ వలిఉల్లాహ్ షా గారు ఇలా తెలిపారు: పై హదీస్‌లో అనారోగ్యమని ఎక్కడ ప్రస్తావించబడలేదు కాని అబూ దావూద్ రజి మాత్రం పొందుపర్చిన హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖనంలో ఈ పదాలు గలవు. అన్న రసూల ల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ ఖదిమ మక్కత వహువ యష్‌తకీ ఫతాఫ అలా రాహిలతిహీ అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చేరుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) అనారోగ్యంతో ఉన్నారు. కావున హుజూర్ (స) తమ ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేశారు. ఒక వ్యక్తి సుదూర ప్రయాణం చేసి మక్కాకు చేరుకున్న తరుణంలో అనారోగ్య మునకు గురైనచో ఇస్లామీయ ధర్మశాస్త్రము వారికి సౌకర్యవంతమైన అవకాశాన్ని కల్పించింది. వారిని హజ్ యాత్ర పుణ్యము నుండి నివారించలేదు. అలాంటి వారు తమ ఒతాము ప్రయాణించిన సాధనాల ద్వారా ప్రదక్షణలు చేయవచ్చును.

(1633) హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా ఉల్లేఖించారు: నేను అనారోగ్యముగా ఉన్న విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయగా, ఒంటెపై కూర్చొని ప్రదక్షణలు చేయమని హుజూర్ (స) ఆదేశించారు. అలా నేను ప్రదక్షణలు పూర్తి చేశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖానా కాబా ప్రక్కన నమాజ్ చదువుచున్నారు. హుజూర్ (స) **వత్తూరి వ కితాబిన్ మస్‌తూరిన్** పఠించారు. (బుఖారి)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బార్ బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజి సామీప్యంలో ఆసీనులయ్యే ప్రముఖలలో హుర్ బిన్ ఖైస్ కూడ ఒకరు. పైగా వారు ఖారి అనగా పవిత్ర ఖుర్ఆన్ యొక్క పాండిత్యం గలవారు. ఖారిలు పెద్ద వయస్కులైనను, చిన్న వయస్కులైనను వీరు సమావేశాలలో హజ్రత్ ఉమర్ రజి సమీపంలో కూర్చునేవారు. వారికి సలహాలు ఇచ్చేవారు.

హజ్రత్ ఉమర్ రజి వద్దకు ఒక యూదుడు మరియు ముసల్మానుడు గొడవపడుతూ వచ్చారు. హజ్రత్ ఉమర్ రజికు యూదుడు సత్యంపై ఉన్నట్లు తెలిసింది. అందుకు వారికి అనుగుణముగా తీర్పునిచ్చారు. అందుకు ఆ యూదుడు అల్లాహ్ ప్రమాణం! మీరు న్యాయబద్ధమైన తీర్పునిచ్చారు అని అన్నాడు.

ఒకరోజు ఉమర్ రజి వద్దకు ఒక వ్యక్తి వచ్చాడు. ప్రజలు గుమికూడి ఉన్నప్పుడు ఇలా అన్నాడు. ఓ ఉమర్! అల్లాహ్‌కు భయపడుము. అతని మాటలు విన్న కొందరు చాలా కోపగ్రస్తులైనారు. అతనిని కూర్చోబెట్టుటకు ప్రయత్నించారు. అప్పుడు హజ్రత్ ఉమర్ అతనితో ఇలా అన్నారు. మీరు నా లోపాలను నాకు తెలుపనిచో మిమ్ములను వదిలి పెట్టను. దానిని నేను సవరించుకోనిచో నాకు బాగుండదు.

హజ్రత్ ఉమర్ రజితో ఒక యూదుడు ఇలా అన్నాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక సూక్తి గలదు. ఒకవేళ ఆ సూక్తి మా గ్రంథంలో అవతరించినచో మేము ఆ రోజును పండుగ దినముగా జరుపుకునేవారము. హజ్రత్ ఉమర్ రజి ఇలా అడిగారు. అది ఏ సూక్తి. అందుకు అతడు అల్‌యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం....అనే సూక్తి అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఉమర్ రజి ఇలా అన్నారు. ఆ రోజు మాకు రెండు పండుగల రోజు. ఒకటి జుమా రోజు, రెండవది అరఫాత్ రోజు. ఆ రోజున ఈ సూక్తి అవతరించినది.

మీ పిల్లలకు ఈదడం, గుర్రపు స్వారిలను నేర్పించండి. సామేతలను, మంచి మంచి కవితలను గుర్తు చేయించండి. అనగా విజ్ఞానం పట్ల ఆసక్తిని కూడ కల్పించండి. ఈ సందర్భముగా గుర్తుంచుకోవలసి మరొక విషయమేమనగా, హజ్రత్ ఉమర్ రజి కవిత్వపు అనేక లోపాలను కూడ రూపమాపారు. ఆ కాలంలో అరబ్ మొత్తం ఈ విధానాన్ని అనుసరించేవారు. కవులు ఉత్తమురాల్ల పేర్లను తమ కవిత్వాలలో బహిరంగముగానే ఉచ్చరించేవారు. వారితో వారికి ఉన్నటు వంటి ప్రేమను కూడ వ్యక్త పరిచేవారు. హజ్రత్ ఉమర్ రజి ఈ విధానాన్ని రూపుమాపారు. చాలా కఠినముగా శిక్షించడం ప్రారంభించారు.

అల్లాహ్ అక్బర్! వారివురు (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి)ల సత్యత, స్వచ్చత ఎంత గొప్పవిగా ఉన్నాయో!. వారు ఇరువురు (శుభప్రదమైన) ప్రాంతంలో సమాధి చేయబడ్డారు. ఒకవేళ మూసా (అ) మరియు ఈసా (అ)లు ప్రాణాలతో ఉన్నట్లయితే వారు మనస్ఫూర్తిగా ఆ ప్రాంతంలో సమాది చేయబడాలని విన్నవించుకున్నా కూడ వారి దక్కేది కాదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 26 నవంబర్ 2021, (26 నభువ్వత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

హజ్రత్ ఉమర్ రజి ఆస్థానంలో విజ్ఞానవేత్తలకు ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్ అవగాహన కల్గియున్నవారికి వారు చిన్న వయస్సువారైనను, యువకులైనను, పెద్ద వయస్కులైనను అందరికి చాలా గొప్ప స్థాయి ఉండేది. బుఖారి లో ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఉయైయినా బిన్ హిసన్ బిన్ హుజైఫా మదీనాకు వచ్చారు. తమ సోదరుడి కుమారుడైన హుర్ బిన్ ఖైస్ ఇంట్లో బస చేశారు. హజ్రత్ ఉమర్ రజి సామీప్యంలో ఆసీనులయ్యే ప్రముఖలలో హుర్ బిన్ ఖైస్ కూడ ఒకరు. పైగా వారు ఖారి అనగా పవిత్ర ఖుర్ఆన్ యొక్క పాండిత్యం గలవారు. ఖారిలు పెద్ద వయస్కులైనను, చిన్న వయస్కులైనను వీరు సమావేశాలలో హజ్రత్ ఉమర్ రజి సమీపంలో కూర్చునేవారు. వారికి సలహాలు ఇచ్చేవారు. ఉయైయినా తన సోదరుడి కుమారుడితో ఇలా అన్నారు. ఓ నా సోదరుడి కుమారా! ఈ అమీర్ వద్ద నీ కంటూ ఒక ప్రత్యేకత ఉన్నది. కావున వారిని కలుసుకోవడానికి నాకు అనుమతిని ఇప్పించుము. అందుకు హుర్ బిన్ ఖైస్ ఇలా అన్నారు: నీవు వారిని కలుసుకోవడానికి వారి నుండి నేను అనుమతిని తీసుకుంటాను. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా తెలిపారు: ఈ క్రమంలోనే హుర్ ఉయైయినా కొరకు అనుమతిని కోరారు. హజ్రత్ ఉమర్ రజి కూడ అనుమతిని ఇచ్చారు. ఉయైయినా వారి వద్దకు చేరుకున్న తరువాత అతడు ఓ ఖత్తాబ్ కుమారుడా! ఈ వ్యవహారం ఏమిటి?. అల్లాహ్ ప్రమాణం! మీరు మాకు అధిక ధనమును ఇవ్వడం లేదు, మా మధ్యలో మరియు మా సంపదలో మాతో న్యాయబద్ధముగా వ్యవహరించడం లేదు అని అన్నాడు. ఈ మాటలు వినగానే హజ్రత్ ఉమర్ రజికు చాలా కోపం వచ్చింది. వారు ఏదో సమాధానం ఇవ్వడానికి ప్రయత్నిస్తుండగానే హుర్ బిన్ ఖైస్ హజ్రత్ ఉమర్ రజితో ఈ విధముగా అన్నారు. ఓ అమీరుల్ మోమినీన్! అల్లాహ్ తాలా తన ప్రవక్తనుద్దేశించి ఇలా అన్నాడు: **ఖుజిల్ అఫ్వ వఅముర్ బిల్ ఉర్‌ఫి వ అరిజ్ అనిల్ జాహిలీన్** (ఆరాఫ్: 200). ఓ ప్రవక్తా! ఎల్లప్పుడు క్షమాగుణంతో వ్యవహరించుము. మంచిని ఆదేశించుము. మూర్ఖులకు దూరముగా ఉండుము. ఈ ఉయైయినా ఒక మూర్ఖుడు. అల్లాహ్ ప్రమాణం! హుర్ ఈ సూక్తిని చదివి వినిపించగానే హజ్రత్ ఉమర్ రజి అంతటితోనే ఆగిపోయారు. ఏమి అనలేదు. హజ్రత్ ఉమర్ రజి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాన్ని విని ఆగిపోయారు. (సహి బుఖారి, కితాబుల్ తఫ్సీర్, సూరతుల్ ఆరాఫ్ బాబ్ ఖుజిల్ అఫ్వా..... హదీస్ 4642)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ఉమర్ రజి గారి ఆస్థానంలో చోటుచేసుకున్న ఒక ఘటనను గూర్చి ఇలా తెలిపారు: " హజ్రత్ ఉమర్ రజి ఆస్థానంలోకి ఒక పాలకుడు వచ్చాడు. ఆ సమయంలో అక్కడు కూర్చున్నటు వంటి 10 సంవత్సరాల ఒక బాలుడిని చూసి అయిష్టతను వ్యక్తపర్చుతూ ఇంతగొప్ప సమావేశ ఆస్థానంలో ఈ పిల్లకాయలు ఎందుకు ఉన్నారు? అని ఆలోచించాడు. దైవికముగా ఆ పాలకుడి ఏదో ఒక పని హజ్రత్ ఉమర్ రజికు నచ్చలేదు. వెంటనే తలనరకు వ్యక్తిని పిలిచారు. ఆ బాలుడే వెంటనే వల్ కాజిమీనల్ ఘైజ (ఆలే ఇమ్రాన్: 135) అనే సూక్తిని పఠించాడు. ఆ తరువాత వ ఆరిజ్ అనిల్ జాహిలీన్ (ఆరాఫ్: 200)ను కూడ పఠించాడు. ఆ తరువాత ఇతడొక మూర్ఖుడు అని అన్నాడు. హజ్రత్ ఉమర్ రజి ముఖము ఎరుపు రంగులోకి మారిన కూడ మౌనంగా ఉండిపోయాడు. ఆ సమయంలో అతని సోదరుడు " అనగా ఏ పాలకుడైతే అలా భావించాడో అతని సోదరుడు అతనితో "చూడుము! నీవు ఎవరినైతే చులకన చేసి చూస్తున్నావో ఆ బాలుడే నిన్ను కాపాడినాడు అని అన్నాడు." (హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 2, పుట 122).

హజ్రత్ ఉమర్ రజి బాలలకు ఏ విధముగా శిక్షణ ఇచ్చేవారు అనే విషయంలో ఈ కథనము గలదు. యూసూఫ్ బిన్ యాకూబ్ ఇలా ఉల్లేఖించారు. ఇబ్నే షఆబ్ గారు నన్ను నా సోదరుడు మరియు నా పిన్నాన కుమారుడుతో మీరు బాల్యంలో ఉన్నందున మిమ్ములను మీరు తక్కువ చేసుకోకూడదు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ రజి ఏ విషయంలోనైన సలహాలు తీసుకోదలచినచో వారు రజి పిల్లలను కూడ పిలిపించి వారి ఆలోచన శక్తిని పెంచడం కోసం వారి నుండి కూడ

సలహాలు తీసుకునేవారు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అజ్ ఇబ్నూ జూజి, పుట 165, ప్రచురణ మిస్రియతుల్ అజ్‌హార్)

ఉహద్ యుద్ధంలో విజయం అపజయముగా మారిన క్షణంలో ముసల్మానులకు తీవ్ర నష్టము వాటిల్లినది. ఆ సమయంలో అబూ సుఫ్యాన్ మూడు సార్లు ఇలా పిలిచాడు: ఇక్కడ హజ్రత్ ఉమర్ రజి పౌరుషంను గూర్చిన ప్రస్తావన గలదు. ఆ ప్రజలలో ముహమ్మద్ ఉన్నాడా? దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు సమాధానం ఇవ్వకూడదని అనుచరులను అడ్డుకున్నారు. ఆ అతడు మూడు సార్లు గట్టిగా అరుస్తూ ఈ విధముగా అడిగాడు. మీలో అబూఖాఅఫా కుమారుడు ఉన్నాడా? ఆ తరువాత మరల మూడు సార్లు గట్టిగా అరుస్తూ మీలో ఇబ్నే ఖత్తాబ్ ఉన్నాడా?. ఆ తరువాత అతడు తన మిత్రుల వద్దకు వెళ్ళి అందరు హతమార్చబడ్డారు అని అన్నాడు. ఈ మాట వినడంతో హజ్రత్ ఉమర్ రజి కోపాన్ని ఆపులోక పోయాడు. వెంటనే ఇలా సమాధానం ఇచ్చారు. ఓ అల్లాహ్ శత్రువుడా! నిశ్చయముగా నీవు అబద్ధం పలికావు. నీవు ఎవరిని గూర్చి అడిగావో వారందరు ప్రాణాలతోనే ఉన్నారు. మీరు ఊహించని విషయాలలో ఎన్నో అంశాలు మీ కోసం నిర్ణయించబడ్డాయి. అందుకు అబూసుఫ్యాన్ ఈ యుద్ధం బదర్ యుద్ధానికి ప్రతీకారం. యుద్ధం ఒక మద్దెల వంటిది. ఒకసారి ఒకరిని విజయం వరిస్తుంది, మరొసారి మరొకరిని విజయం వరిస్తుంది. (సహి బుఖారి కితాబుల్ జిహాద్, బబ్ మా యక్రు మిన్ తనజిఅ వల్ ఇఖ్తిలాఫిల్ హర్బ్... హదీస్ 3039)

ఆ తరువాత బైతుల్ మాల్ సంపదను కాపాడడం మరియు దానిని పర్యవేక్షలో ఉంచడం వంటివాటిని గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. జైద్ బిన్ అస్లం ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి పాలు త్రాగారు. ఆ పాలు వారికి చాలా బాగా రుచించాయి. ఎవరో ఒకరు వారికి ఒక గ్లాసులో పాలను ఇచ్చారు. వారు రజి త్రాగారు, బాగున్నాయన్నారు. వారు రజి తమకు పాలు ఇచ్చిన వ్యక్తిని ఈ పాలు ఎక్కడి నుండి తీసుకవచ్చావు? అని అడిగారు. అందుకు అతడు నేను ఒక చెలిమ వద్దకు వెళ్ళాను. అక్కడ కొందరు జకాత్ ఒంటెలకు నీళ్ళు త్రాగిస్తున్నారు. ఆ సమయంలో ఒకరు నా కోసం వాటి పాలను తీసి నాకు ఇచ్చారు. నేను ఆ పాలను నీళ్ళ గిన్నేలో పోసుకొని వచ్చాను అని సమాధానం ఇచ్చాడు. వెంటనే హజ్రత్ ఉమర్ రజి తన చేతిని నోట్లో వేసుకొని ఆ పాలను బయటికి కక్కినారు. ( మోత ఇమాం మాలిక్, కితాబు జ్వకాత్ బాబ్ మా జాఅ ఫి అఖజి సదఖాతి వ తష్ఈది ఫీహా హదీస్ 31, దారుల్ అహ్యాయా అత్తారుసుల్ అరబి, బేహారూత్ 1985) ఇది జకాత్ సంపద. దీనిని నేను త్రాగకూడదు అని అన్నారు.

బరాఅ బిన్ మాఅరుర కుమారుడు ఇలా ఉల్లేఖించారు. ఒకరోజు హజ్రత్ ఉమర్ రజి ఇంట్లో నుండి బయటికి వచ్చారు. ఆపై వారు రజి మెంబర్ పై నిలబడ్డారు. ఆ సమయంలో వారు అనారోగ్యముతో ఉన్నారు. వారి ఆరోగ్యం కుదట పడుటకు తేనెను ఉపయోగించాలని వైద్యులు సూచించారు. అక్కడ బైతుల్ మాల్ యొక్క తేనె ఉన్నది. హజ్రత్ ఉమర్ రజి అక్కడి వారితో ఒకవేళ మీరు అనుమతించినచో నేను ఆ తేనెను తీసుకుంటాను . లేనిచో దానిని నేను తీసుకొను అని అడిగారు. కావున ప్రజలు అందుకు అనుమతినిచ్చారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 147, జికర్ ఇస్తఖ్లాఫ్ ఉమర్, ప్రచురణ దారుల్ అహయా అత్తారాసుల్ అరబి బేహారూత్ 1996).

బైతుల్ మాల్ ధనమును కాపాడు విషయంలో ఎలాంటి జాగ్రతలు తీసుకునేవారో తెల్పునట్టి ఒక కథనము ఈ విధముగా గలదు: సంక్షిప్తముగా తెలియజేస్తాను. ఒక మిట్ట మధ్యాహ్నపు ఎండలో నెమ్మదిగా నడిచే రెండు ఒంటెలను ఎక్కడైన తప్పిపోతాయనే ఆలోచనతో వాటిని తోలుకుంటూ హజ్రత్ ఉమర్ రజి కంచెకు వెళ్ళుచున్నారు. అనుకోకుండా హజ్రత్ ఉస్మాన్ రజి వారిని చూసి ఈ పనిని మేము చేస్తాము, మీరు నీడలోకి రండి అని పిలిచారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. మీరు విశ్రాంతి తీసుకోండి. ఇది నా పని. కావున దీనిని నేనే చేస్తాను. ( ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 667, ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ ఫికర్ బేహారూత్ లెబ్నాన్ 2003).

ఈ ఘటననే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు ముసల్మానులకు ధనమును, సంపదను, గౌరవాన్ని, ప్రతిష్టను అందించాడు. అయినా కూడ ముసల్మానులు ఇస్లాం పట్ల నిర్లక్ష్యాన్ని చూపలేదు. కావున మీరు కూడ మీ ధర్మం విషయంలో నిర్లక్ష్యాన్ని చూపకూడదని, ఇస్లామీయ బోధనల పట్ల నిర్లక్ష్యాన్ని చూపకూడదని, మీ బాధ్యత విషయంలో నిర్లక్ష్యం చూపకూడదని తెల్పుచూ ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా ఉల్లేఖించారు: ఒకసారి నేను మదీనా చివరిలోని నాఖుబ్బాలో కూర్చొని ఉన్నాను. ఎండ ఎంత తీవ్రముగా ఉన్నదనగా చివరికి తలుపులు తెరవడానికి కూడ భయమేసింది. అంతలోనే నా సేవకుడు నాతో ఇలా అన్నాడు. చూడండి! ఇంత తీవ్రమైన ఎండలో ఒక వ్యక్తి బయట తిరుగుచున్నాడు. కొంత సమయం తరువాత ఆ వ్యక్తి నా ఖుబ్బా సమీపంలోకి వచ్చాడు. పరిశీలించి చూడగా ఆ వ్యక్తి హజ్రత్ ఉమర్ రజి అని తెలిసింది. వారిని చూడడంతోనే నేను ఆందోళనతో బయటికి వచ్చాను. ఆపై ఇంత ఎండలో మీరు ఎక్కడికి వెళ్ళుచున్నారు? అని అడిగాను. హజ్రత్ ఉమర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. బైతుల్ మాల్‌కు చెందిన ఒక ఒంటె తప్పిపోయింది. దానిని వెదుకుతూ నేను బయలుదేరాను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: అల్లాహ్ తాలా అలల్ అరాఇకి యంజురూన్ అనగా వారు చూడడానికి సింహాసనంపై కూర్చున్న వారు అనుక్షణం పర్యవేక్షణలోనే ఉంటారు,. ప్రాపంచిక భోగభాగ్యాలు, ఐశ్వర్యాలు వారిని ఎన్నడు సోమరులుగా మార్చవు అని తెలిపాడు. వారు ఆ విలాసాల మధ్యలో నిద్రించరు, మేల్కొని, తెలివిగా ఉంటారు. ప్రజల హక్కులను పర్యవేక్షిస్తారు. తమ బాధ్యతలను ఎంతో ఉన్నతముగా, పద్ధతిగా నెరవేరుస్తూ ఉంటారు. (తఫ్సీరే కబీర్ సంపుటి 8, పుట 314-315).

ఇతరుల హక్కులను కాపాడు విషయంను గూర్చి చూసినచో ఒక కథనము ఈ విధముగా గలదు. సయీద్ బిన్ ముసయ్యాబ్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి వద్దకు ఒక యూదుడు మరియు ముసల్మానుడు గొడవపడుతూ వచ్చారు. హజ్రత్ ఉమర్ రజికు యూదుడు సత్యంపై ఉన్నట్లు తెలిసింది. అందుకు వారికి అనుగుణముగా తీర్పునిచ్చారు. అందుకు ఆ యూదుడు అల్లాహ్ ప్రమాణం! మీరు న్యాయబద్దమైన తీర్పునిచ్చారు అని అన్నాడు. (మోత ఇమం మాలిక్, కితాబుల్ అఖ్జియతు, బాబ్ అత్తర్ఘిబ్ ఫి ఖజా బిల్ హాఖ్, రివాయత్ సంఖ్య 1425, ప్రచురణ దారుల్ ఫికర్ 2002)

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఈజిప్ట్‌కు చెందిన ఒక వ్యక్తి హజ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చాడు.అతడు వచ్చి ఇలా అన్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! నేను పీడించ బడకుండా ఉండడం కోసం మీ అభయాన్ని కోరుకుంటున్నాను. అందుకు వారు రజి నీవు చాలా మంచి అభయస్థావరాన్ని ఎంచుకున్నావు అని అన్నారు. అతడు మరల ఇలా అన్నాడు. నేను అమర్ బిన్ ఆస్ రజి కుమారుడితో పరుగు పందంలో పాల్గొన్నాను. నేను అతని కంటే ముందుగా పరిగెత్తాను. అందుకు అతడు నన్ను కొరడాతో కొట్టుచున్నాడు. నేను ఒక గొప్ప వంశానికి చెందిన వారసుడిని, నా కంటే ముందు పరుగెత్తు ధైర్యం నీకు ఎక్కడి నుండి వచ్చింది అని కొడుతున్నాడు. ఈ విషయం వినగానే హజ్రత్ ఉమర్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు నీ కుమారుడిని హాజరు పర్చమని ఆదేశిస్తూ ఒక లేఖను పంపారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వచ్చాడు. హజ్రత్ ఉమర్‌రజి ఆ ఈజిప్ట్‌యుదు ఎక్కడ అని అడిగారు. ఆపై ఆ కొరడాను తీసుకొని అమర్ బిన్ ఆస్ కుమారుడిని కొట్టుము అని ఆదేశించారు. అతడు కొట్టసాగాడు. హజ్రత్ ఉమర్ రజి ఆ ఈజిప్ట్‌యుడితో ఇలా అన్నారు. “ ఆ గొప్ప వంశస్థుని కుమారుడిని కొట్టుము”. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. అతడు అతనిని కొట్టాడు. అతడు అలా కొట్టడాన్ని మేము కూడ సంతోషించాము. అతడు కొరడాతో కొట్టుచూనే ఉన్నాడు. ఇకనైన వదిలి పెట్టినచో బాగుండును అని భావించాము. హజ్రత్ ఉమర్ రజి ఆ ఈజిప్ట్‌యుడితో ఇలా అన్నారు. అమర్ బిన్ ఆస్ తలపై కూడ కొట్టుము. అందుకు ఆ ఈజిప్ట్‌యుదు ఓ అమీరుల్ మోమినీన్! అతని కుమారుడు నన్ను కొట్టాడు. నేను అతనిని కొట్టాను. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజితో నీవు ఎప్పటి నుండి ప్రజలను బానిసలుగా చేసుకోసాగావు?, నిజానికి వారి తల్లులు వారిని స్వతంత్రులుగా జనించారు అని అడిగారు. అందుకు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఓ అమీరుల్ మోమినీన్ ! నాకు ఈ ఘటన గూర్చి తెలియనే తెలియదు. పైగా ఈ ఈజిప్ట్‌యుడు నా వద్దకు కూడ రాలేదు అని సమాధానం ఇచ్చాడు. (కంజూలుల్ ఆమాల్, కితాబుల్ ఫజాయిల్ సంపుటి 6, కథనం సంఖ్య 36005, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహారూత్).

ఒకసారి హజ్రత్ ఉమర్ రజి వద్దకు కొంత నగదు వచ్చింది. వారు ఆ నగదును ప్రజల మధ్యలో పంచిపెట్టారు. ప్రజలు గుమికూడారు. హజ్రత్ సాద్ బిన్ వకాస్ రజి ప్రజలను ప్రక్కకు నెట్టుచూ ముందుకు వచ్చి హజ్రత్ ఉమర్ రజి వద్దకు చేరుకున్నారు. వారు రజి వారిని ప్రక్కకు జరిపి ఇలా అన్నారు. మీరు ఈ భూమండలంపై అల్లాహ్ అధికారానికి భయపడడం లేదా?. ప్రజల సమూహాన్ని చీల్చుతూ ముందుకు వచ్చావు. కావున అల్లాహ్ అధికారం కూడ మీకు ఏ మాత్రం భయపడదని మీకు తెలుపాలని భావించాను. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి రచయిత అలీ ముహమ్మద్ స్సలాబి, పుట 97, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ )

హజ్రత్ ఉమర్ రజి ఎంతటి ధైర్యవంతులో తెల్పు ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి ఒకసారి జుమా ప్రసంగాన్ని ఇస్తూ ఇలా అన్నారు. ఓ ప్రజలారా! మీలో ఏ వ్యక్తి అయినా నాలో ఏదైన తప్పును చూసినచో దానిని సవరించుటకు ప్రయత్నించుము. అప్పుడే ఒక వ్యక్తి నిలబడి ఇలా అన్నాడు. ఒకవేళ మేము మీలో ఏదైన తప్పిదాన్ని చూసినచో దానిని మేము ఖడ్గానితో సరి చేస్తాము. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్‌కు కృతజ్ఞతలు. ఉమర్ తప్పిదాన్ని తన ఖడ్గాల ద్వార సరిచేయునట్టి వ్యక్తులను ఈ సమాజంలో పుట్టించాడు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అలీ ముహమ్మద్ స్సలాబి. పుట 106, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్).

హజ్రత్ ఉమర్ రజి జుమా ప్రసంగాన్ని ఇస్తూ ఇలా అన్నారు. నాకు మంచిని తెలియజేస్తూ, చెడు నుండి అడ్డుకుంటూ మీరు నాకు హితోపదేశాలు చేస్తూ నాకు సహకరించండి. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అలీ ముహమ్మద్ స్సలాబి. పుట 107, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్).

ఒకరోజు ఉమర్ రజి వద్దకు ఒక వ్యక్తి వచ్చాడు. ప్రజలు గుమికూడి ఉన్నప్పుడు ఇలా అన్నాడు. ఓ ఉమర్! అల్లాహ్‌కు భయపడుము. అతని మాటలు విన్న కొందరు చాలా కోపగ్రస్తులైనారు. అతనిని కూర్చోబెట్టుటకు ప్రయత్నించారు. అప్పుడు హజ్రత్ ఉమర్ అతనితో ఇలా అన్నారు. మీరు నా లోపాలను నాకు తెలుపనిచో మిమ్ములను వదిలి పెట్టను. దానిని నేను సవరించుకోనిచో నాకు బాగుండదు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అలీ ముహమ్మద్ స్సలాబి. పుట 106, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్). అనగా అతనితో కేవలం ఇలా మాట్లాడకుము. నా లోపాన్ని కచ్చితముగా చూపించుము అని అన్నారు.

ఒకరోజు హజ్రత్ ఉమర్ రజి ప్రజల మధ్యలో జుమా ప్రసంగం ఇవ్వడానికి నిలబడ్డారు. వారు కేవలం ఓ ప్రజలారా! వినండి, విధేయతను చూపండి అని మాత్రమే అన్నారు. ఒక వ్యక్తి ఆ మాటను ఖండిస్తూ ఇలా అన్నాడు. మేము వినము. విధేయతను ప్రదర్శించము. హజ్రత్ ఉమర్ రజి అతనితో మృదువుగా ఇలా అన్నాడు. ఓ దేవుని దాసుడా! ఎందుకు?. అందుకు అతడు కారణమేమనగా, బైతుల్ మాల్ నుండి మీరు పంపిణి చేసిన బట్టముక్కలతో ప్రజలు కేవలం చొక్కానే కుట్టించుకో గలిగారు. పైజామాకు బట్ట సరిపోలేదు. మీకు కూడ అంతే బట్ట లభించి ఉండవచ్చును. అలాంటప్పుడు మీరు జతను ఎలా కుట్టించుకున్నారు? అని అడిగాడు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. నీవు అక్కడే ఉండుము. ఆ తరువాత తన కుమారుడు అబ్దుల్లాహ్‌ను పిలిపించాడు. అబ్దుల్లాహ్ వచ్చి ఇలా అన్నాడు. తాను తన భాగంగా లభించిన బట్టను కూడ తన తండ్రికి ఇచ్చాను. తద్వారా వారు జతను కుట్టించుకున్నారు. ఈ సమాధానం విని ప్రజలు సంతృప్తి చెందారు. ఆ వ్యక్తి ఇలా అన్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! ఇప్పుడు వింటాను, విధేయతను ప్రదర్శిస్తాను. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అలీ ముహమ్మద్ స్సలాబి. పుట 106, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్).

ఇలాంటి జిద్దు గాళ్ళు కూడ కొందరు ఉంటారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి శిక్షణ పొందిన అనుచరులు మాత్రం ఎన్నడు ఇలా మాట్లాడేవారు కాదు. వారి నోటి నుండి ఎన్నడు ఇలాంటి మాటలు వినలేదు. వీరు తరువాత కాలంలో ముసల్మానులైనవారు. లేదా పూర్తిగా అజ్ఞానులు, నిరక్ష్యరాసులు, అవివేకులు. అనుచరులలో ఇలాంటి విషయాలు కనిపించేవి కావు. వారు పూర్తి స్థాయిలో వినయ విధేయతలను పాటించేవారు.

ఇస్లాం ధార్మిక వ్యవహారాలలో స్వాతంత్ర్యమును కల్పిస్తుంది. ఈ విషయంలో హజ్రత్ ఉమర్ రజి నడవడిక ఎలా ఉండేదో తెల్పు ఒక కథనము ఇలా గలదు. ఇస్కిందరియాను జయించిన తరువాత అక్కడి ఒక గవర్నర్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు ఒక సందేశాన్ని పంపారు. ఓ అరబ్ తెగలారా! మేము మీ కంటే ఎక్కువ శత్రుత్వాన్ని కల్గియున్న తెగలకు అనగా ఫారసీయులకు, రోమన్‌లకు జిజియాను చెల్లిస్తున్నాము. ఒకవేళ మీరు అంగీకరించినచో మేము మీకు జిజియాను చెల్లిస్తాము. అందుకు నిబంధన ఏమిటనగా మీరు పట్టుకున్న మా యుద్ధ సైనికులను తిరిగి మాకు అప్పగించండి. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఖిలాఫత్ ఆస్థానానికి ఈ విషయాన్ని వ్రాసి పంపారు. హజ్రత్ ఉమర్ రజి ఈ విధముగా సమాధానంను ఇచ్చారు. మీరు ఇస్కిందరియా గవర్నర్‌కు ఈ సందేశాన్ని పంపించండి. నిశ్చయముగా వారు జిజియాను చెల్లించండి!. కాని ఏ సైనికులు మీ ఆధీనంలో ఉన్నారో అనగా ముసల్మానుల ఆధీనంలో ఉన్నారో వారికి పూర్తి స్వతంత్రమును కల్పించబడును. వారు ఇస్లాంను స్వీకరించవచ్చును, లేదా తమ పురాతన ధర్మమునే కొనసాగించు కోవచ్చును. ఒకవేళ వారు ఇస్లాంను స్వీకరించి ముసల్మానులైనచో వారికి ముసల్మానులకు కల్పించబడుచున్న హక్కులు కల్పించబడును. కాని ఎవరైతే వారి ధర్మమును కొనసాగించుకుంటారో వారు మాత్రం వారి మతస్తులు చెల్లిస్తున్నట్లుగా తప్పకుండా జిజియాను చెల్లించాలి. మొత్తానికి హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఖైదీలందరిని ఏకం చేశారు. వారి ముందు ఖలీఫా ఆదేశాలను చదివి వినిపించారు. ఫలితముగా అనేక మంది ఖైదీలు ఇస్లాంను స్వీకరించి ముసల్మానులైనారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 512–513, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012).

ధార్మిక స్వతంత్రము విషయంలో వారు ఎన్ని జాగ్రతలను పాటించేవారనగా, ఈ విషయంను గూర్చి ఒక కథనము ఇలా గలదు. ఒకసారి ఒక క్రైస్తవ వృద్ధురాలు తన ఏదో అవసరం కోసం హజ్రత్ ఉమర్ రజి వద్దకు వచ్చింది. హజ్రత్ ఉమర్ రజి ఆ మహిళతో నీవు ఇస్లాంను స్వీకరించినచో రక్షించబడుతావు, అల్లాహ్ ముహమ్మద్ (స)ను సత్యంతో అవతరింపజేశాడు అని అన్నారు. అందుకు ఆ మహిళ వృద్ధురాలు నేను వృద్ధురాలిని, మృత్యువు కూడ సమీపిస్తున్నది అని సమాధానం ఇచ్చింది. మొత్తానికి వారు ఆ వృద్ధురాలి అవసరాన్ని తీర్చారు. కాని వారు రజి భయపడ్డారు. ఆమేకు చేసిన సహాయంను అడ్డుగా పెట్టుకొని ఇస్లాంను స్వీకరించమని ఒత్తిడి తెచ్చినట్లుగా ఉండకూడదని భావించారు. అందుకు వారు తరువాత తన చర్య పట్ల అల్లాహ్ తాలాను క్షమావణలు కోరుకున్నారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ అల్లాహ్! నేను కేవలం సన్మార్గమును చూపించాను. అంతేగాని ఎలాంటి ఒత్తిడి తీసుకరాలేదు. ఇంతగా జాగ్రతలు తీసుకునేవారు.

(సయ్యిదినా ఉమర్ బిన్ ఖత్తాబ్, డాక్టర్ అలీ ముహమ్మద్ స్సలాబి, పుట 101, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 2007)

మరొక ఘటన గలదు. హజ్రత్ ఉమర్ రజి వద్ద ఒక క్రైస్తవ సేవకుడు ఉండేవాడు. అతని పేరు అషఖ్. అతడే స్వయముగా ఇలా తెలిపాడు. నేను హజ్రత్ ఉమర్ రజి సేవకుడిని. వారు రజి ఇలా అన్నారు. నీవు ఇస్లాంను స్వీకరించుము. తద్వారా నేను ముసల్మానుల వ్యవహారాలలో నీ నుండి కూడ సహాయాన్ని తీసుకుంటాను. ఎందుకనగా ముసల్మానుల వ్యవహారాలలో ముస్లిమేతరుల సహాయాన్ని తీసుకోకూడదని మాకు నిబంధన గలదు. కాని నేను తిరస్కరించాను. ఆ సేవకుడే అన్నాడు. అందుకు వారు రజి ఇలా అన్నారు. లా ఇక్రాహిద్దీన్ అనగా ధార్మిక విషయంలో ఎలాంటి బలవంతం లేదు. హజ్రత్ ఉమర్ రజి మరణం ఆసన్నమైనప్పుడు వారు నాకు స్వతంత్రాన్ని ఇచ్చారు. ఆపై నీకు ఇష్టం వచ్చిన చోటికి వెళ్ళవచ్చును. (సయ్యిదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వ్యక్తిత్వం, కార్యనిర్వాహణ. అలీ ముహమ్మద్ స్సలాబి, ఉర్దూ అనువాదం. పుట 184, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫ్ఫర్ ఘడ్, పాకిస్తాన్).

జంతువులను కనికరించుట, దయచూపుటను గూర్చితెల్పునట్టి ఒక కథనము. అహనఫ్ బిన్ ఖైస్ ఇలా ఉల్లేఖించారు. మేము ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వద్దకు ఒక బృందంగా ఒక గొప్ప విజయ శుభవార్తను తెలియజేఉయుటకు వెళ్ళాము. మీరు ఎక్కడ బస చేశారు? అని వారు రజి మమ్ములను అడిగారు. అందుకు మేము ఫలాన ప్రాంతంలో అని సమాధానం ఇచ్చాము. అందుకు వారు మాతో పాటు వచ్చారు. మేము ప్రయాణిస్తున్న ఒంటెల ముక్కుతాడు వద్దకు చేరుకున్నారు. ఒక్కొక్క దానిని పరిశీలించి చూసి ఇలా అన్నారు. మీరు మీ ఈ ఒంటెల విషయంలో అల్లాహ్‌కు భయపడడం లేదా?. వాటి హక్కులను కూడ చెల్లించాలనే విషయం మీకు తెలియదా?. అవి గడ్డి మేయడానికి ఎందుకు మీరు వాటిని వదలలేదు?.

(సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, అలీ ముహమ్మద్ స్సలాబి, పుట 171, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 171)

హజ్రత్ ఉమర్ రజి ఒక ఒంటెను చూశారు. దానిలో నిస్సహాయత, జబ్బు లక్షణాలు కనిపించసాగాయి. సాలిం బిన్ అబ్దుల్లాహ్ ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి తమ చేతిని ఒంటె యొక్క వెనుక భాగంలో ఒక గాయముపై పెట్టి తనను తాను ఉద్దేశించుకుంటూ ఇలా అన్నారు. నీ గురించి అల్లాహ్ తాలా నన్ను ఎక్కడ అడుగుతాడో అని నేను భయపడుతున్నాను. ( అత్తబ్ఖాతుల్‌కుబ్రా, బాబ్ జికర్ ఇస్తఖ్‌లాఫ్ ఉమర్, సంపుటి 3, పుట217, దారుల్ ఇల్మియత్ బెహ్రూత్).

మరొక కథనము ఈ విధముగా గలదు: వారు ఇలా తెలిపారు: ఒకసారి హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. నా మనస్సులో తాజా చేపలు తినాలనే కోరిక కల్గింది. యర్ఫా ( హజ్రత్ ఉమర్ రజి సేవకుని పేరు) ఒంటెపై ఎక్కి ప్రయాణించ సాగాడు. చాలా వేగంగా పరుగెత్తించి ఒక మంచి చేపను కొనుగోలు చేసి తీసుక వచ్చాడు. ఆ తరువాత ఆ ఒంటెను నీటితో కడిగాడు. అంతలోనే హజ్రత్ ఉమర్ రజి కూడ వచ్చారు. అతని ఒంటెను చూసి అతనితో ఇలా అన్నారు. నీవు దీని చెమటను కడగడం మర్చిపోయావు. దాని చెవి క్రింద ఉన్నది. నీవు ఉమర్ కోరికను తీర్చడం కోసం ఒక జంతువును ఇబ్బందికి గురి చేశావు. అల్లాహ్ ప్రమాణం! ఉమర్ నీవు తెచ్చిన ఈ చేపను రుచి చూడదు. (కంజూలుల్ ఆమాల్, కితాబుల్ ఫజాయిల్, సంపుటి 6, పుట 287, సంఖ్య 35966, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్).

ఒకసారి హజ్రత్ ఉమర్ రజి వద్దకు వేసవి కాలంలో ఇరాక్ నుండిఒక బృందం వచ్చింది. వారిలో అహ్‌నఫ్ బిన్ ఖైస్ కూడ ఉన్నాడు. హజ్రత్ ఉమర్ రజి తలపాగ చుట్టుకొని జకాత్‌కు చెందిన ఒంటెలపై పట్టాను కప్పుతున్నారు. వారు రజి ఇలా అన్నారు: ఓ అహనఫ్! నీ దుస్తువులను విప్పుము!. ఇక్కడికి రమ్ము. ఈ ఒంటెల విషయంలో అమీరుల్ మోమినీన్‌కు సహాయం అదించుము. ఇవి జకాత్‌కు చెందిన ఒంటెలు. వీటిలో అనార్థులకు, వితంతువులకు, అనాథకులకు హక్కు గలదు. (కంజూలుల్ ఆమాల్, సంపుటి 3, కితాబుల్ ఖిలాఫా మాఅల్ ఇమారతు / ఖిసముల్ అఫ్‌ఆల్, హదీస్ సంఖ్య 14303, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ ఉమర్ రజి ఒక యూదునికి ఇచ్చిన ఒక సమాధానంను గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. తారీఖ్ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు. యూదులలో నుండి ఒక వ్యక్తి వారిరజితో ఇలా అన్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! మీ గ్రంథంలో ఒక సూక్తి గలదు. దానిని మీరు కూడ పఠిస్తుంటారు. ఒకవేళ ఆ సూక్తి మా యూదులపై అవతరించినచో మేము ఆ రోజు పండుగ దినముగా జరుపుకునేవారము. అందుకు హజ్రత్ ఉమర్ రజి అతనిని అది ఏ సూక్తి అని అడిగారు. అతడు ల్ యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం వ అత్‌మమ్‌తు అలైకుం నిఅమతి వ రజీతు లకుల్ ఇస్‌లామ దీనన్ (మాయిదాహ్:4) అనగా ఈ రోజు మేము మీ కోసం ఈ ధర్మాన్ని సంపూర్ణం చేశాము. మీకు మా అనుగ్రహాలన్నింటిని ఇచ్చాము. మేము మీ కోసం ఇస్లాం ధర్మమును ధర్మముగా ఇష్టపడినాము. హజ్రత్ ఉమర్ రజి అతనికి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. ఈ సూక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన ఆ రోజు, ఆ ప్రాంతం కూడ మాకు బాగా గుర్తున్నది. ఆ సమయంలో హుజూర్ (స) జుమా రోజున అరఫాత్ మైదానంలో ఉన్నారు. (సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ జియాదతుల్ ఈమాని వ నుఖ్‌సానుహు, హదీస్ 45).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విషయంను గూర్చి ఈ విధముగా తెలిపారు: " హజ్రత్ ఉమర్ రజితో ఒక యూదుడు ఇలా అన్నాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక సూక్తి గలదు. ఒకవేళ ఆ సూక్తి మా గ్రంథంలో అవతరించినచో మేము ఆ రోజును పండుగ దినముగా జరుపుకునేవారము. హజ్రత్ ఉమర్ రజి ఇలా అడిగారు. అది ఏ సూక్తి. అందుకు అతడు అల్‌యౌమ అక్‌మల్‌తు లకుం దీనకుం....అనే సూక్తి అని సమాధానం ఇచ్చాడు. అందుకు ఉమర్ రజి ఇలా అన్నారు. ఆ రోజు మాకు రెండు పండుగల రోజు. ఒకటి జుమా రోజు, రెండవది అరఫాత్ రోజు. ఆ రోజున ఈ సూక్తి అవతరించినది. (తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 6).

కొందరు వ్యక్తులు హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ఈ విధముగా ప్రస్తావించుతుంటారు. అష్‌అస్ ఈ విధముగా ఉల్లేఖించాడు. నేను ఇమాం షాఫి తెల్పుచుండగా ఇలా విన్నాను. ప్రజలు ఏదేని విషయంలో భిన్నాభిప్రాయాలను కల్గియున్నచో వారు ఆ విషయంలో హజ్రత్ ఉమర్ రజి ఎలా వ్యవహరించారు అని చూసేవారు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ రజి సలహాలు సంప్రదింపులు తీసుకోకుండా ఏ పని చేసేవారు కాదు. (హులియతుల్ అవ్‌లియా, సంపుటి 4, పుట 304–305, కథనము 5841, మక్తబ ఈమాన్, అత్తబియతు ఊలా 2007).

ఇమాం షాఫి ఇలా తెలిపారు: నేను హజ్రత్ ఖబీస బిన్ జాబిర్ తెల్పుచుండగా ఈ విధముగా విన్నాను. నేను హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజికు తోడుగా ఉన్నాను. వారి వలె దైవ గ్రంథమును పారాయణంను చేయువారిని, ధర్మమును అర్థం చేసుకొనువారిని, వారి వలే మంచిగా బోధనలు చేయువారిని మరొకరిని చూడలేదు. (తారీఖ్ దిమిష్క్ల్ కబీరహ్ లి ఇబ్నే అసా కర్ సంపుటి 11, భాగం 21, పుట 128, దారుల్ అహ్‌యా అత్తరాసుల్ అరబి అత్తబ్ఖాతుల్ ఉలా 2001)

హజ్రత్ అసన్ బస్రీ రజి ఇలా ఉల్లేఖించారు. మీరు మీ సమావేశాలను పరిమళముగా తీర్చిదిద్ద దలచుకున్నచో హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన అధికముగా చేయండి. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నే జూజి పుట 217, మక్తబ మిస్రియతుల్ అజ్‌హర్)

ముజాహిద్ ఇలా ఉల్లేఖించారు. మేము పరస్పరం చర్చించుకుంటున్నాము. నిశ్చయముగా హజ్రత్ ఉమర్ రజి కాలంలో షైతాన్‌లు బంధించబడుతాయి. వారు రజి అమరులైనప్పుడు అవి భూమండలపై గెత్తులు వేయసాగాయి. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ఇబ్నే జూజి పుట 217, మక్తబ మిస్రియతుల్ అజ్‌హర్)

హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ఈ విధముగా గలదు. వారి రజికు కవితల పట్ల చాలా ఇష్టత ఉండేది. వారు కవి కాకపోయినా, కవిత్వాలను వినేవారు, ఇష్టపడేవారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు. నేను హజ్రత్ ఉమర్ రజితో పాటు కలసి ప్రయాణం చేశాను. ఒకరాత్రి మేము ప్రయాణిస్తుండగా, వారి రజికి సమీపంలోకి వచ్చాను. వారు రజి తన ఒంటె పై కూర్చొని కొరడాతో కొట్టుచూ ఈ క్రింది పంక్తులను చదువసాగారు.

కజ్జబ్‌తుం వ బైతిల్లాహి యుఖ్‌తలు అహమదు
వ లమ్మా నుతాయిను దూనహు వ నునాజిలు
వ నుస్‌లిముహు హత్తా నుస్రఅ హౌలవు
వ నజ్‌హల అన్ అబ్‌నాఇనా వల్ హలాఇలి

మీరు అబద్ధం పలుకుచున్నారు. అల్లాహ్ గృహము ఖాన కాబా ప్రమాణం! హజ్రత్ అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుడు కాదు. ఎప్పటి వరకైతే మేము వారిని కాపాడడం కోసం మా బల్లెములతో, ఖడ్గాలతో మా నైపుణ్యంతను ప్రదర్శించు నంత వరకు. మేము యుద్ధం చేస్తూ వారికి సమీపంలోకి వచ్చి మరణించనంత వరకు మేము వారిని వదిలి పెట్టము. అప్పటి వరకు మేము మా వారసులను, కుటుంబ సభ్యులను మరిచిపోతాము.

వమా హమలత్ మిన్ నాఖతిన్ ఫౌఖ రహ లిహో
అబర్ర వ అవ్‌ఫా జిమ్మతన్ మిన్ ముహమ్మది

ఏ ఒంటె కూడ తన వీపుపై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ సత్కార్యములను, వాగ్దానాలను పూర్తి చేయు మానవున్ని ఎక్కించుకోలేదు. (తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 577, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2012)

ఒక చారిత్రకారుడైన డాక్టర్ అలీ ముహమ్మద్ సలాబి తన పుస్తకం సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి వ్యక్తిత్వం, కార్యనిర్వాహణలో కవితల పట్ల వారికి ఉన్నటు వంటి ఆసక్తిని గూర్చి ఈ విధముగా వ్రాసారు. ఖులఫాయే రాషిదీన్‌లో అందరి కంటే ఎక్కువ కవితల ద్వారా ఉదాహరణలను హజ్రత్ ఉమర్ రజి ఇచ్చేవారు.

వారిని గూర్చి మరి కొందరు రచయితలు ఈ విధముగా కూడ వ్రాసారు: వారి ముందు ఏ సమస్య వచ్చినను వారు దానికి అనుకూలమైన ఒక కవితను వినిపించేవారు. మరల ఇలా తెలపడం జరిగుతుంది. ఒకసారి వారు రజి క్రొత్త దుస్తువులను ధరించి భయటికి వచ్చారు. ప్రజలు వారిని చాలా ఆశ్చర్యముతో చూడసాగారు. అప్పుడు వారు రజి వారికి ఒక ఉదాహరణనే కవిత ద్వారా వినిపించారు.

లం తుఘ్ని అన్ హుర్‌ముజిన్ యౌమన్ ఖజాయినుహు
వల్‌ఖుల్‌దు ఖద్ హావలత్ ఆదున్ ఫమా ఖలదూ
ఐనాల్ ములూకు ల్లతి కానత్ నవాఫిలుహా
మిన్ కుల్లి అవ్‌బిన్ ఇలైహా రాకిబున్ యఫిదు

అనగా మరణ సమయంలో హుర్‌ముజ్‌కు అతని ఖజాన ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. ఆద్ జాతి వారు శాశ్వతముగా జీవించాలని భావించుకున్నారు. కాని శాశ్వతముగా జీవించలేక పోయారు. తన చెలిమలకు, లోయలకు వచ్చునట్టి ప్రతి ఒక్క బాటసారుని సేదతీర్చునట్టిఆ చక్రవర్తి ఎక్కడికి పోయాడు?. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ వ్యక్తిత్వం, కార్యనిర్వహణ అనువాదం అలీ ముహమ్మద్ స్సలాబి పుట 333, ప్రచురణ మక్తబతుల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

అలీ ముహమ్మద్ సలాబి మరల ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి ఇస్లామీయ జీవిత వైవిధ్యం బహిర్గతమయ్యే కవితలను, ఇస్లామీయత్‌కు ప్రత్యేక దర్పణముగా నిలిచునట్టి కవితలను, భావనలో, అర్థాలలో ఇస్లామీయ బోధనలకు వ్యతిరేకముగా లేనట్టి కవితలను చాలా ఇష్టపడేవారు. వారు రజి ముసల్మానులను గొప్ప గొప్ప కవితలను గుర్తు చేయాలని ప్రోత్సహించేవారు. కవితలను నేర్చుకోండి. వాటిలో ప్రత్యేకతలను అన్వేషిస్తారు. పైగా వివేక వంతుల విజ్ఞత దాగి ఉంటుంది. ఉన్నత విలువలను చూపిస్తాయి. కవితల ప్రయోజనాలను గూర్చి వారు రజి కేవలం ఈ పదాలనే పలుకలేదు. కవితలను మనస్సుయొక్క తాళంగా, మానవ శరీరంలో మంచి మార్పులు కల్గజేయు చిత్రముగా భావించేవారు. వారు రజి కవితల ప్రయోజనాలను, లాభాలను గూర్చి ఈ విధముగా తెలిపేవారు. మానవుని విశిష్ట లక్షణమేమనగా అతడు ఒక చిన్న పంక్తిలో నిగూడ అర్థంను వివరించడం. వాటిలో తమ అవసరాలను కూడ వర్ణించడం. వాటి ద్వారా కరుణ మరియు కఠిన మనస్థత్వం గల వ్యక్తులను కూడ సున్నితత్వం చేయగలరు.దుష్ట స్వభావ వ్యక్తిత్వం గల మానవున్ని తన వైపు మరల్చుకోవచ్చును.

మూర్ఖత్వపు కవులు. అనగా మూర్ఖత్వ కాలపు నాటి పాత కవుల కవితలను కూడ ఎంతో ఇష్టముగా గుర్తుచేసుకునేవారు. అందుకు గల కారణం దైవగ్రంథపు వివరణలు, భావాలతో వాటికి కూడ చాలా అనుబంధం ఉన్నది. వారు రజి ఇలా తెలిపేవారు. మీరు మీ కవితలను గుర్తుచేసుకోండి కాని మార్గభ్రష్టత్వంను అనుసరించకుము. ప్రేక్షకులు మా కవితలు ఏమిటి? అని అడిగారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మూర్ఖత్వకాలపు కవితలు అని సమాధానం ఇచ్చారు. వాటిలో మీ గ్రంథం పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క వివరణ గలదు. మీ గ్రంథపు వాక్యాలు గలవు. వారు రజి ఇలా ప్రోత్సహించడం వారి శిష్యుడు మరియు పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదకులు అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి గారి అభిప్రాయానికి అనుగుణముగా ఉన్నది. వారి అభిప్రాయమేమనగా, మీరు ఖుర్‌ఆన్‌ను పఠిస్తున్నప్పుడు మీకు అర్థం కానప్పుడు మీరు ఆయా సూక్తుల భావాలను అరబ్ కవుల కవిత్వాలలో అన్వేషించండి. ఎందుకనగా కవులు అరబ్‌ల అభిమానులు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ వ్యక్తిత్వం మరియు కార్యనిర్వాహణ అనువాదం అలీ ముహమ్మద్ సలాబి పుట 336, మక్తబతుల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్).

భారత ఉపఖండ ప్రముఖ చరిత్రకారుడు అల్లామా షిబ్లీ నుఅమాని తన పుస్తకం అల్ ఫారూఖ్‌లో ఉమర్ రజి గారికి కవితల పట్ల ఉన్న ఆసక్తిని గూర్చి ప్రస్తావించుతూ ఈ విధముగా వ్రాసారు: కవితలు, కవిత్వాలను గూర్చి హజ్రత్ ఉమర్ రజికు తక్కువ ప్రాముఖ్యత ఉన్నప్పటికి, వారు చాలా తక్కువ కవితలను చెప్పేవారనే విషయంలో ఎలాంటి అనుమానం లేదు. కవితల పట్ల ఎంతటి ఆసక్తిని వారు కల్గి ఉండేవారనగా, వారిజీవిత చరిత్రలో ఈఘట్టాలను మనం వదిలివేయలేము. అరబ్‌కు చెందిన ఒక ప్రముఖ, ప్రఖ్యాత కవి కవితలు చాలా గుర్తుండేవి. కవులందరిపై వారికి ప్రత్యేకమైన అభిప్రాయాలు కూడ ఉండేవి. ఉమర్ రజి కాలంలో వవారి కంటే ఎక్కువ కవితలు చదివే వ్యక్తి మరోకరు లేరని భాష నిపుణులు అంగీకరించారు.

జాహిజ్ తన పుస్తకం అల్ బయ్యాన్ వత్తబయ్యాన్‌లో ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తన కాలంలో అందరి కంటే ఎక్కువ కవిత్వాలు పలికేవారు. హజ్రత్ ఉమర్ రజి ఎంత ఆసక్తిని కల్గియున్నారనగా, మంచి కవితలను విన్నట్లైయితే వారు వాటి ద్వారా అనుభూతిని చెందుతూ పదే పదే వినిపించేవారు. వాస్తవానికి వారు ఖిలాఫత్ బాధ్యతల వలన ఇలాంటి పనులలో నిమగ్నమయ్యే అవకాశమే వారికి లభించేది కాదు. కాని వారిలో ఆసక్తి ఉన్నందున వారు వందాలది పంక్తులను గుర్తుచేసుకునేవారు. భాష పండితులు ఇలా అనేవారు. వారు ఎన్ని కవితలను గుర్తు చేశారనగా, ఎప్పుడైన ఏదైన సమస్యను పరిష్కరించ వలసి వచ్చినచో వారు తప్పకుండా ఒక కవితను పఠించేవారు. వారు రజి వ్యక్తిత్వ భావన, స్వతంత్రత, మనస్సును ఆహ్లదపరిచే, పొగడ్తలతో కూడిన మరియు గుణపాఠాలకు చెందిన కవితలను అధికముగా గుర్తుంచుకునేవారు. ఈ కారణం చేతనే సైన్యాధిపతులకు మరియు జిల్లా పర్యావేక్షకులకు ప్రజలు కవితలను గుర్తు చేసుకునేలా ప్రోత్సహించండి అని ఆదేశాలు జారి చేశారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబూ మూసా అష్రీ రజికు ఈ ఆదేశాలు జారి చేశారు. ప్రజలను కవితలను గుర్తు చేయాలని ఆదేశించండి. ఎందుకనగా వాటిలో ఉత్తమ గుణగణాలు మరియు సన్మార్గములకు సంబంధిచిన మార్గములు గలవు. అన్ని జిల్లాలకు వారు పంపిన ఆదేశాలు ఈ విధముగా ఉన్నాయి.

మీ పిల్లలకు ఈదడం, గుర్రపు స్వారిలను నేర్పించండి. సామేతలను, మంచి మంచి కవితలను గుర్తు చేయించండి. అనగా విజ్ఞానం పట్ల ఆసక్తిని కూడ కల్పించండి. ఈ సందర్భముగా గుర్తుంచుకోవలసి మరొక విషయమేమనగా, హజ్రత్ ఉమర్ రజి కవిత్వపు అనేక లోపాలను కూడ రూపమాపారు. ఆ కాలంలో అరబ్ మొత్తం ఈ విధానాన్ని అనుసరించేవారు. కవులు ఉత్తమురాల్ల పేర్లను తమ కవిత్వాలలో బహిరంగముగానే ఉచ్చరించేవారు. వారితో వారికి ఉన్నటు వంటి ప్రేమను కూడ వ్యక్త పరిచేవారు. హజ్రత్ ఉమర్ రజి ఈ విధానాన్ని రూపుమాపారు. చాలా కఠినముగా శిక్షించడం ప్రారంభించారు. ఇలాంటి ప్రకటనలను నేరంగా నిర్ధారించారు. ఇలాంటి కవితలు పలికే హుతయ్యను నేరస్థుడిగా భావించి ఖైది చేశారు. (అల్ ఫారూఖ్, షబ్లీ నూఅమాని, పుట 330-333, మక్తబ అల్ హర్మయిన్ లాహౌర్ 1431హిజ్రి).

అల్లామా షబ్లీ నూఅమాని మరల ఇలా వ్రాసారు: ఆ కాలంలో అందరి కంటే ఎక్కువ ప్రాముఖ్యత గల కవి ముత్‌మమ్ బిన్ నువైరహ్ అని చెప్పుకోవచ్చును. వీరి సోదరుడిని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ పొరపాటున హత్య చేశారు. ఈ ఘటన వారిని ఎంతగా దిగ్భ్రాంతికి గురి చేసిందనగావారు పదే పదే ఏడ్చేవారు. తన సోదరుడిని గూర్చి గొప్పగా కవితలు చేప్పేవాడు. హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి వారు వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ రజి ప్రశంస కవితలను చదవమని కోరినప్పుడు వారు కొన్ని పంక్తులను చదివి వినిపించారు. హజ్రత్ ఉమర్ రజి వారితో ఇలా అన్నారు. ఒకవేళ నాకు ఇంత గొప్పగా ప్రశంస కవితలు చెప్పడం వచ్చినచో నేను నా సోదరుడైన జైద్‌ను గూర్చి ప్రశంస కవితలను తెలిపేవాడిని. అందుకు అతడు ఓ అమీరుల్ మోమినీన్! ఒకవేళ నా సోదరుడు మీ సోదరుడి వలే హత్యగావించబడినచో అనగా అమరుడైనచో నేను ఎన్నడు కూడ ఇలాంటి కవితలను పలికేవాడిని కాను.

హజ్రత్ ఉమర్ రజి ఎల్లప్పుడు ఇలా తెలిపేవారు. నాతో ముత్‌మమ్ చూపిన సానుభూతి కంటే గొప్పగా మరెవరు కూడ సానుభూతిని చూపలేదు.

(అల్ ఫారూఖ్, షబ్లీ నుఅమాని, పుట 345, మక్తబ అల్ హర్మైయిన్ లాహౌర్ 1431).

హజ్రత్ ఉమర్ రజి వైభవాలను, విశిష్టతలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

"కొన్ని సంఘటనలు భవిష్యవాణి రూపంలో ఒకేసారి పూర్తి గావించబడుతాయి అని నమ్ముకున్నప్పుడు అవి క్రమబద్ధముగా బహిర్గతం అవుతుంటాయి. లేదా మరొక వ్యక్తి కొరకు అవి పూర్తి గావించబడుతాయి. మనం చూసినచో మన ప్రియతమ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణిఅనగా ఖైసర్ మరియు కిస్రాల ఖజానాల తాళం చెవులు హుజూర్ (స) చేతికి ఇచ్చినట్టు తెలిపారు. వాస్తవానికి చూసినచో అది పూర్తి గావించబడదానికి ముందే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైసర్ మరియు కిస్రాల ఖజానాలను చూడలేదు, వాటి తాళం చెవులకు బహిర్గతముగా చూడలేదు. కానిఅది దైవ నిర్ణయం కావునా ఆ ఖజాన మరియు తాళం చెవులు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు లభించాయి. ఎందుకనగా హజ్రత్ ఉమర్ రజి ఉనికి ఒక విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికికి ప్రతి చాయ అనబడుతుంది. అందుకే దైవవాణి

సమయంలో హజ్రత్ ఉమర్ రజి హస్తం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముగా నిర్ణయించబడింది. (అయ్యామే సులహ్, రుహానీ ఖజాయిన్ సంపుటి 14, పుట 265)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ అక్బర్ రజియల్లాహ్ తాలా అన్హు, హజ్రత్ ఫారూఖ్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు మరియు హజ్రత్ జున్నూరైయిన్ రజియల్లాహు తాలా అన్హు మరియు హజ్రత్ అలీ ముర్తజా రజియల్లాహ్ అన్హు అందరికి అందరు నిజమైన ధార్మిక న్యాసవంతులే. అబూబకర్ రజియల్లాహు తాలా అన్హు ఇస్లాం యొక్క రెండవ ఆదమ్‌గా పేర్కొనవచ్చును. అదే విధముగా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్హు ఒకవేళ ధార్మిక విషయంలో నిజమైన న్యాసవంతులు కానిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ ఒక్క సూక్తిని కూడ దైవం నుండి అవతరించిన సూక్తిఅని చెప్పడానికి అవకాశమే ఉండేదికాదు. (మక్తూబాతే అహ్మద్ సంపుటి 2, పుట 151, మక్తూబ్ సంఖ్య 2, మక్తూబ్ బనామ్ హజ్రత్ ఖాన్ సాహెబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారు, ప్రచురణ రబ్వా).

మరల హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: నాకు నా దైవం నుండి ఖిలాఫత్‌ను గూర్చి అన్వేషణ పూరిత బోధనలను అనుగ్రహించడం జరిగింది. పరిశోధకుల వలే అందుకు తగిన వాస్తవానికి చేరుకున్నాను. కావున నా దేవుడు నాపై ఈ విషయాన్ని బహిర్గతం చేశాడు. సిద్దీఖ్, ఫారూఖ్, ఉస్మాన్ (రజియల్లాహు అన్హులు) పుణ్యాత్ములు, విశ్వాసులు. అల్లాహ్ చేత ఎన్నుకోబడిన వారు. పైగా కరుణామయుడైన దేవుని అనుగ్రహాలతో ప్రత్యేకించబడ్డారు. అధికులు తమ విజ్ఞానంతో ఆయా ఉపకారులను గూర్చి సాక్ష్యానిచ్చారు. వారు మహోన్నతుడైన మరియు పవిత్రుడైన అల్లాహ్ కొరకు తమ జన్మ స్థానాలను వదిలారు. అన్ని రకాల యుద్ధ బట్టిలలో దూకినారు. ఎండాకాలపు మధ్యాహ్నపు తీవ్రమైన ఎండలను, శీతకాలపు చలులను కూడ లెక్క చేయలేదు. పైగా వారు నవయువకుల వలే ధర్మం కోసం దైవ మార్గంలో తమ సర్వస్వంను అర్పించుకున్నారు. తమ వారివైపు, అన్యులవైపు మోకము త్రిప్పలేదు. వారందరిని అల్లాహ్ కొరకు వదిలి వేశారు. వారి ఆచరణలలో సువాసన, వారి కర్మలలో సుగంధ పరిమళాలు వెదజల్లేవి. ఇవన్నియు వారి స్థాయికి చెందిన తోటలు, వారి సత్కార్యముల పూల తోటల వలే మార్గదర్శం చేస్తాయి. కావున మీరు వారి స్థాయి యొక్క ఔనత్యాన్ని మేరుపులతో, కాంతులతో గుర్తించుము. కాని తొందర పడుతూ అపోహలకు గురి కాకుము. కొన్ని కథనాలను వాస్తవమని భావించకుము. ఎందుకనగా వాటిలో చాలా విషం మరియు కల్పితాలు కలగలిసినాయి. అవి నమ్మకయోగ్యమైనవి కావు. వాటిలోని అనేక కథనాలు తల క్రిందులు చేయునట్టి తూఫాన్ మరియు వర్షపు సమయంలో మెరిసే మెరుపులాంటివి. కావున అల్లాహ్‌కు భయపడుము. ఆ కథనాలను అనుసరించువారిలో చేరకుము. ”

(సిర్రుల్ ఖిలాఫా, ఉర్దూ అనువాదం పుట 25-26)

మరల వారు ఇలా తెలిపారు: దేవుని ప్రమాణం! అల్లాహ్ తాలా ఇరువురు షేక్‌లు అనగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజిలతో పాటు మూడవ వ్యక్తి జున్నూరైయిన్ కూడ ఉన్నారు. ప్రతి ఒక్కరిని ఇస్లాం గుమ్మాలుగా, ఖైరుల్ అనామ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాపు ప్రతి మొదటి పటాలముగా చేశాడు. కావున ఎవరైతే వారి వైభవాన్ని తిరస్కరించుతారో వారి ఖచ్చితమైన ఆధారాలను చులకనగా చూస్తారో వారితో మర్యాదగా వ్యవహరించకుండా కించపరుచుతూ, వారిని దూషిస్తూ, వారిని గూర్చి చెడుగా మాట్లాడుచున్నచో వారి విశ్వాసమే ఎక్కడ వ్యర్థమైపోతుందనే భయం నాకు పట్టుకున్నది. వారిని బాధించినచో, వారిని శపించినచో, వారిని నిందించినచో వారి హృదయాలు కఠినమవుతాయి, దయామయుడైన అల్లాహ్ ఆక్రోశానికి వారు గురైతారు. నా అనుభవాన్ని చెబుతున్నాను , ఈ విషయాన్ని నేను ఎంతో స్పష్టముగా తెలియజేశాను. ఆ నాయకుల పట్ల ద్వేషం ను, అసూయను కల్గియుండడం శుభములను అనుగ్రహించు దేవునితో సంబంధాలను తెంచుకోవడమే అని అర్థం. వారితో ఎవరు కూడ శత్రుత్వంను పెంచుకున్న కూడ వారిపై కరుణా మరియు కనికరపు మార్గాలన్నియు మూసివేయబడును. వారిపై విజ్ఞాన మరియు వివేకపూరిత ద్వారాలు మూసివేయబడుతాయి. అల్లాహ్ తాలా వారిని ప్రాపంచిక భోగభాగ్యాల ఆస్వాధనలోనే విడిచిపెట్టును. వారు తమ మనోవాంచలను తీర్చుకొనుటలోనే మునిగిపోయి ఉంటారు. వారిని తన ఆస్థానం నుండి దూరముగా ఉండువారిగా, నిరాకరించబడువారిగా చేయును.

వారిని అనగా ఖులఫాయే రాషిదీన్‌లను ప్రవక్తలను పీడించినట్లుగా పీడించారు. సందేశహరులను శపించినట్లుగానే వారిని కూడ శపించారు. ఇలా వారు సందేశహరుల వారసులుగా నిరూపించబడ్డారు. ప్రళయ దినమున వారి ఫలం వలన జాతులు మరియు తెగలకు చెందిన ఇమాములను పోలినట్లు నిలబడుదురు. ఎందుకనగా ఒక విశ్వాసి ఏలాంటి కారణం లేకుండానే శపించబడినచో, అవిశ్వాసుడని పిలువబడినచో, ఏ కారణం లేకుండా వారిని అవమానించి, దూషించినచో వారు ప్రవక్తలను పోలినట్లు ఉందురు. అల్లాహ్ యొక్క దైవాంశ దాసులను పోలి ఉందురు. ఆ తరువాత ప్రవక్తలకు ప్రతిఫలం ఇచ్చినట్లే వారికి కూడ ప్రతిఫలం నొసంగబడును. సందేశహరులకు లభించినట్లుగా పుణ్య ఫలం దక్కుతుంది. వైభవోపేతుడైన మరియు పవిత్రుడైన అల్లాహ్ వారిని కొనియాడినట్లుగా వీరు నిశ్చయముగా హజ్రత్ ఖైరుల్ అన్బియా అనుసరణలో ఒక గొప్ప స్థాయిని చేరుకున్నారు. వారు ఒక గొప్ప సమాజీకులు. అతడు తన పవిత్రమైన ఆత్మతో ఏ విధముగా తన పావనీయులకు సహాయ సహకారములను అందించాడో అదే విధముగా వీరికి కూడ తన ఆత్మతో సహాయాన్ని అందించాడు. వాస్తవానికి వారి సత్యత యొక్క తేజస్సులు, వారి పవిత్రత సూచనలు పూర్తి స్థాయిలో బహిర్గతమయ్యాయి. వారు సత్యవంతులనే విషయం ఎంతో స్పష్టముగా బహిర్గతమైనది. వారు అల్లాహ్‌తో, అల్లాహ్ వారితో సంతృప్తి చెందారు. ఈ ప్రపంచంలో ఎవరికి అనుగ్రహించని అనుగ్రహాలను వారికి అనుగ్రహించాడు. (సిర్రుల్ ఖిలాఫా ఉర్దూ అనువాదం పుట 28-30)

మరల హుజూరు (అ) షియ్యా వర్గీయుల ఒక అభిమతాన్ని ఖండిస్తూ ఇలా తెలిపారు: షియ్యా వర్గీయులలో ఎవరైతే (అబూబకర్ ) సిద్దీఖ్ రజి లేదా (ఉమర్ ) ఫారూఖ్ రజిలు (అలీ) ముర్తజా లేదా (ఫాతిమా) అజ్జహరతు రజిల హక్కులను పాముల చేశారని, వారిపై దౌర్జన్యం చేశారని భావిస్తారో వారు న్యాయానికి తిలోదకాలు ఇచ్చి, దౌర్జన్యాన్ని చంక ఎత్తుకున్నవారనబడుదురు. దుష్టుల మార్గంను ఎంచుకున్న వారగుదురు. నిశ్చయముగా వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త కొరకు తమ ప్రాంతాలను, తమ బంధువులను, తమ ఐశ్వర్యాన్ని, తమ సామాగ్రిని వదిలివేశారు. వారు అవిశ్వాసుల చేత బాధించబడ్డారు. వారు దుష్టుల దుష్టత్వం వలన నిరాధారులైనారు. అయినా కూడ వారు మంచి వారివలే, పుణ్యాత్ముల వలే సహనాన్ని ప్రదర్శించారు. ఫలితముగా వారు ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. అయినా కూడ వారు తమ గృహాలను వజ్రవైడుర్యాలతో నింపుకోలేదు. తన కుమారులకు, కుమార్తేలకు బంగారం, వెండి ఆభరణాలను అప్పగించలేదు. వారికి లభించిన ప్రతీదానిని బైతుల్ మాల్‌కు అప్పగించారు. వారు ప్రపంచీకుల వలే, మార్గభ్రష్టుల వలే తమ కుమారులను ఖలీఫాగా నియమించలేదు. వారు ఈ ప్రపంచంలో తమ జీవితాన్ని చాలా సాధాసీదాగా, పేదరికంతో గడిపారు. వారు సంపన్నులు, ధనవంతుల వలే విలాసాల వైపు ఆసక్తిని కనబర్చలేదు. అలాంటి వారిని గూర్చి ఇలా భావించుకోవచ్చునా?. అనగా వారు బలవంతముగా ప్రజల సంపదలను లాక్కున్నారు. ప్రజల హక్కులను పాములు చేశారు. దోచుకున్నారు. సకల లోకాలకు నాయకుడైన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంలో ఉండడం వలన వారు ఇలా ప్రభావితులైనారా?. నిజానికి చూసినచో సకల లోకాల సంరక్షుడైన అల్లాహ్ వారిని గూర్చి కొనియాడాడు.

వాస్తవమేమనగా, అల్లాహ్ తాలా వారి ఆత్మలను పవిత్రం చేశాడు. వారి మనస్సులను పరిశుద్ధం చేశాడు. వారి రూపాలలో తేజస్సును నింపాడు. రాబోవు కాలపు పావనులకు వారిని మార్గదర్శకులుగా నిలిపినాడు. వారిసంకల్పాలు చెడుగా ఉండేవని ఎలాంటి చిన్నపాటి ఆధారమును గాని, లేదా చిన్నపాటి ఆలోచనలను గాని మాకు లభించలేదు. లేదా వారు చిన్నపాటి తప్పులు చేసినట్లుగా కూడ ఆధారాలు లేవు. వారు దౌర్జన్యాన్ని అవలంభించాలని అనుకున్నట్లుగా పటిష్ట ఆధారాలే మియు లేవు. దేవుని ప్రమాణం! వారు న్యాయబద్ధతను పాటించు వ్యక్తులు. ఒకవేళ వారికి ఒక లోయకు సమానమైన అక్రమ సంపదను ఇచ్చిన కూడ వారి దానిని కన్నెత్తి చూసేవారు కాదు. అధముల వలే అటువైపు మొగ్గుచూపేవారు కాదు. ఒకవేళ బంగారం పర్వతాలకు సమానంగా లేదా ఏడు భూములకు సమానంగా ఉన్నా కూడ వారు పట్టించుకునేవారు కాదు. ఒకవేళ వారికి సక్రమమైన సంపద లభించినచో వారు దానిని తన దైవం నుండి బహుమానంగా భావించి దానిని కూడ

దైవ మార్గంలో మరియు ధార్మిక యుద్ధాల కొరకు ఖర్చుచేసేవారు. కావున మనం వారిని గూర్చి కేవలం కొన్ని వృక్షాల కోసం ఫాతిమా అజ్జహర రజికు కోపాన్ని తెప్పించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సు ముక్కను దుష్టుల వలే బాధించారని ఎలా ఆలోచించగలము?. నిజానికి చూసినచో సత్పురుషులు, పుణ్యతత్వంను కల్గియుంటారు. సత్యంపై నిలకడగా ఉంటారు. అల్లాహ్ తాలా నుండి వారిపై కరుణా కురుస్తుంది. అల్లాహ్ తాలా నిష్టాపరుల అంతరాత్మను బాగుగా ఎరుగును. (సిర్రుల్‌ఖిలాఫత్, అనువాదం ఉర్దూ పుట 37-39)

మరల వారు ఇలా తెలిపారు: నిజమేమనగా, (అబూబకర్) సిద్దీఖ్ రజి మరియు (ఉమర్) ఫారూఖ్ రజి ఇరువురు ప్రముఖ అనుచరులు. వారు ఇరువురు హక్కులను చెల్లించు విషయంలో ఎన్నడు నిర్లక్ష్యం వహించలేదు. వారు నిష్టాపరతను తమ మార్గంగా, న్యాయబద్ధతను తన లక్ష్యముగా ఎంచుకున్నారు. వారు పరిస్థితులను చాలా క్షుణ్ణముగా పరిశీలించేవారు. ఆంతర్యము వరకు చేరుకునేవారు. ప్రాపంచిక లక్ష్యయాలు ఎన్నడు వారి ఉద్దేశాలుగా నిలువలేఉ. వారు తమ కోరికలను దైవ విధేయతకు అర్పించారు. అధిక అనుగ్రహాల కొరకు మరియు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమునకు సహకరించుటకు ఈ షేకైనులు (అనగా అబూబకర్ మరియు ఉమర్ రజియల్లాహ్ అన్‌ముమాలు) వంటి వారు మరెవరు కూడ లేరు. ప్రకాశవంతమైన, తేజోవంతమైన సూర్యుని (సల్లల్లాహు అలైహి వసల్లం) చుట్టూ ఈ ఇరువురే చంద్రుని వలే పరిభ్రమించారు. హుజూర్ (స) ప్రేమలో లీనమైపోయారు. వారు సత్య కొరకు అన్ని రకాల బాధలను అనుభవించారు. మరెవ్వరు సాటి లేని ఆ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు అన్ని రకాల అవమానాలను ఎంతో సంతోషముగా, ఇష్టముగా స్వీకరించారు. అవిశ్వాసులు, వ్యతిరేకులతో మరియు అవిశ్వాసుల సైన్యాలతో ఎదురుపడినప్పుడు సింహాల వలే పోరాడినారు. అలా ఇస్లాం ఆధిక్యతను సాధించినది. శత్రువుల సైన్యాలు అవమానించ బడ్డాయి. అన్యారాధన రూపుమాపబడింది. దాని ఆనవాళ్ళు లేకుండా చేశారు. సమాజం మరియు ధర్మం యొక్క సూర్యుడు ప్రకాశించసాగాడు. ఆమోదించబడు ధార్మిక సేవలు చేస్తూ ముసల్మానుల మెడలను ఉపకారం మరియు అభిమానపు తాకట్టు నుండి కాపాడుతూ వారివురు ఖైరుల్ ముర్సలీన్ (స) సాన్నిహిత్యంలో చేరుకున్నారు. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం. ఈ అనుగ్రహం ఏ ధర్మనిష్టాపరుడికి దాపరికంగా లేదు. నిశ్చయముగా అనుగ్రహం అల్లాహ్ చేతిలో ఉన్నది. అతడు కోరుకున్న వారికి దానిని అనుగ్రహించును. ఏ వ్యక్తి అయితే సంపూర్ణ ప్రీతితో అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకుంటాడో అతడు ఎన్నడు వృధా చేయబడదు. ఒకవేళ ప్రపంచపు అన్ని వస్తువులు అతనికి శత్రుత్వం వహించిన అల్లాహ్‌ను కోరుకొనువారు ఎన్నడు ఎలాంటి నష్టాన్ని, ఇబ్బందిని చూడదు. అల్లాహ్ సత్యవంతులను నిరాధారులుగా వదిలి వేయడు.

అల్లాహ్ అక్బర్! వారివురు (అబూబకర్ రజి మరియు ఉమర్ రజి)ల సత్యత, స్వచ్ఛత ఎంత గొప్పవిగా ఉన్నాయో!. వారు ఇరువురు (శుభప్రదమైన) ప్రాంతంలో సమాధి చేయబడ్డారు. ఒకవేళ మూసా (అ) మరియు ఈసా (అ)లు ప్రాణాలతో ఉన్నట్లయితే వారు మనస్ఫూర్తిగా ఆ ప్రాంతంలో సమాది చేయబడాలని విన్నవించుకున్నా కూడ వారి దక్కేది కాదు. వాస్తవమేమనగా ఈ వైభవం కేవలం ఆకాంక్ష ద్వార నెరవేరదు. ఈ అనుగ్రహం ఆకాంక్షతో, కోరికలతో లభించదు. ఇది కేవలం అల్లాహ్ తాలా వైపు నుండి ఒక శాశ్వత అనుగ్రహం. ఈ అనుగ్రహం కేవలం ఎవరి వైపు అల్లాహ్ తాలా ఆసక్తిని కనబర్చుతాడో వారికే లభిస్తుంది. వీరే చివరికి అల్లాహ్ అనుగ్రహపు దుప్పటితో కప్పబడుతారు. "

(సిర్రుల్ ఖిలాఫాత్, ఉర్దూ అనువాదం, పుట 77-79)

మరల వారు (అ)ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లాం ఉన్నటు వంటి నిలకడను ఆ ముగ్గురు అనుచరులు స్థిరపరిచారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు చేసిన కృషి కూడ తక్కువేమి కాదు. కాని వారి కార్యనిర్వాహణ చర్యలు ఏ విధముగాను సిద్దీఖేఅక్బర్ రజియల్లాహ్ అన్‌హు కార్యనిర్వాహణను తగ్గించలేవు. ఎందుకనగా విజయపు మార్గమును సిద్దీఖే అక్బర్ రజియే సుమగం చేశారు. ఒక గొప్ప విపత్తును వారే అంతమొందిచారు. అలాంటి సమయంలో హజ్రత్ అబూబకర్ రజి ఎదుర్కొన కష్టాలను హజ్రత్ ఉమర్ రజి ఎదుర్కొనలేదు. మొత్తానికి సిద్దీఖ్ రజి మార్గంను సుగుమం చేశారు. దానిపై ఉమర్ రజి విజయ ఢంకాను మ్రోగించారు." (మల్పూజాత్ సంపుటి 6, పుట 414-415).

మరల మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనస్సును గూర్చి ఈ విధముగా తెల్పుచున్నారు. హుజూర్ (అ) మనస్సులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు షేకైన్ హజ్రత్ అబూబకర్ మరియు ఉమర్‌ల పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు మరియు గౌరవ మర్యాధలను గూర్చి. " మసీహ్ మౌవూద్ (అ) అభిమానంలో తలమునకలైన ఒక మిత్రుడు ఒకసారి హుజూర్ (అ) సన్నిధిలో ఈ విధముగా విన్నవించుకున్నాడు. మీకు ఉన్నటు వంటి స్థాయిదృష్ట్యా మేము ఎందుకు మిమ్ములను షేకైన్" అనగా హజ్రత్ అబూబకర్ మరియు ఉమర్ "ల కంటే గొప్పవారిగా భావించుకోకూడదు?. రసూల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సామిప్యం గలవారిగా ఎందుకు భావించకూడదు?. అల్లాహ్ అల్లాహ్‌ఈ మాటను వినగానే హజ్రత్ అఖ్దస్ " అనగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం " లో మార్పుకనిపించినది. వారి తల నుండి పాదాల వరకు తెలియని ఏదో విచిత్రమైన సంఘర్షన చోటు చేసుకున్నది." ఇట్లన్నారు. "నేను దేవుని ఘయ్యూర్ మరియు ఖుద్దూస్ నామముల ప్రమాణంగా తెల్పుచున్నాను. ఆ సమయంలో నా విశ్వాసం హుజూర్ అఖ్దస్ పట్ల ఇంకా పెరిగిపోయింది. వారు వెంటనే ఆరు గంటల పాటు నిర్విర్యామముగా ఉపన్యాసం చేశారు. వారు ఉపన్యాసం ప్రారంభించినపుడు గడియరాన్ని చూశాను. వారు ఉపన్యాసాన్ని ముగించినపుడు గడియారాన్ని చూశాను. పూర్తిగా ఆరు గంటల పాటు. ఒక్క నిమిషం తేడా కూడ లేదు. ఇంత సేపు ఒకే అంశాన్ని ప్రసంగించడం, నిరంతరంగా ప్రసంగించడం ఒక అద్భుత చర్య. ఈ మొత్తం అంశంలో వారు రసూలే కరీం అలైహి అఫ్జలు స్సలాతు వతస్లిమాతుకు చెందిన ప్రశంసలు, వైభవాన్ని గూర్చి మరియు తమ శిష్యరికంను గూర్చి మరియు వారు హుజూర్ (స) పాదరక్షకులతో సమానంగా భావించుకోవడంను గూర్చి, గౌరవప్రదమైన షేకైయిన్ (హజ్రత్ అబూబకర్ మరియు ఉమర్) ల విశిష్టతలను గూర్చి ఈ విధముగా తెలిపారు. ఆపై ఇలా అన్నారు. " నేను ఆ మహోన్నతుల పాదధూళిగా పేర్కొనబడడం నాకు చాలా గర్వకారణముగా ఉన్నది. ఇదే నాకు చాలు".

వారికి అల్లాహ్ తాలా అనుగ్రహించినటు వంటి విశిష్టతలను ప్రళయ దినము వరకు మరెవరు కూడ పొందలేరు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఎప్పుడు ఈ ప్రపంచంలో అవతరిస్తారు. షేకైన్ అలైహిమా స్సలాం (హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ ఉమర్) కు లభించిన ఇలాంటి సేవా భాగ్యం ఎప్పుడు దొరుకుతుంది. (మల్పూజాత్ సంపుటి 1, పుట 326)

హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన ఇంతటితో ముగిసింది. అనగా ఖుత్బా ప్రసంగాలు. ఇన్షా అల్లాహ్ తాలా ఒక ముందు అల్లాహ్ తాలా అనుగ్రహించినచో హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి ప్రస్తావన కొనసాగుతుంది.

---

హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ హయాంలోని విషయమిది. హజ్రత్ చౌధ్రీ హాకీమ్ దీన్ గారు ఖాదియాన్‌లోని బోర్డింగ్ హౌస్‌లో ఒక సాధారణ ఉద్యోగిగా వుండిరి. వారి మొదటి సంతానము సందర్భమున వారి భార్య తీవ్ర అనారోగ్యానికి గురైరి. వారిట్లు తెలిపిరి. మరో దారి లేక నేను రాత్రి పదకొండు గంటలకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ఇంటికి చేరుకొని ఇప్పుడు నేను హుజూర్ గారితో భేటీ కాగలనా అని కాపలాదురుణ్ని అడిగితిని. లేదని కాపలాదారుడు సమాధానమిచ్చెను. కాని హుజూర్ నా మాట విని నన్ను లోపలికి పిలిచిరి. నేను భార్య బాధను తెలిపితిని. వారు దుఆ చేసి ఖర్జూరముపై ఊది నాకిస్తు దీనిని తీసుకెళ్లి నీ భార్యకు తినిపించుము, ప్రసవం తర్వాత నాకు కూడ సమాచారము అందించుమని సూచించిరి. హజ్రత్ హాకీమ్ దీన్ ఇట్లు తెలిపిరి. నేను ఆ ఖర్జూరమును నా భార్యకు తినిపించితిని. ఆ ఖర్జూరము మహిమాన్వితంగా ప్రభావము చూపడం మొదలు పెట్టెను. కొద్ది సమయము తర్వాతనే ప్రసవం జరిగెను. రాత్రి పూట హుజూర్ నిద్రిస్తున్నారని భావించి నేను హుజూర్‌ను నిద్ర లేపడం సముచితము కాదని ఊహించితిని. ఉదయం ఫజ్ర్ నమాజ్ తర్వాత హాజరై విషయము మొత్తం విన్నవించుకొంటిని. బదులుగా హుజూర్ ఇట్లనిరి. ప్రసవం తర్వాత మీరు భార్యాభర్తలిద్దరు ప్రశాంతంగా నిద్రపోయిరి. నాకు కూడ సమాచారము అందించినచో నేను కూడ విశ్రాంతి తీసుకొనేవాడిని. నేను రాత్రంతా నీ భార్య కొరకు దుఆ చేస్తూ వుంటిని. ఈ సంఘటన తెలుపుతు హాకీమ్ దీన్ గారు అచేతనంగా రోధించసాగిరి. చప్రాసి అయిన హాకీమ్ దీన్ స్థాయి ఏమిటి, గొప్ప నూరుద్దీన్ స్థాయి ఎక్కడ?

(దిన పత్రిక అల్ ఫజల్ దుఆ సంచిక 28 డిసంబర్ 2015 పుట 43)

# జుమా ప్రసంగము

ఈ రోజు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన ప్రారంభించబడుతుంది. హజ్రత్ అబూబకర్ రజి పేరు అబ్దుల్లాహ్ కాగా, వారి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ ఆమిర్. పిలుచుకునే పేరు అబూబకర్. వారి బిరుధులు అతీఖ్ మరియు సిద్దీఖ్‌లు. వారు రజి ఏనుగుల దాడి జరిగిన 2 సంవత్సరాల 6 మాసాలకు 573 సంవత్సరంలో జన్మించారని చెప్పుకోవడం జరుగుతుంది.

హజ్రత్ అబూబకర్ రజి తల్లిదండ్రులు హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత కూడ చాలా రోజుల వరకు జీవించేయున్నారు. వారివురు తమ కుమారుని అనగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలాఅన్‌హు సంపదను వారసత్వంగా పొందారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత ముందుగా వారి తల్లి మృతి చెందినది.

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. అప్పుడు హుజూర్ (స) వారిని అంత అతీఖు ల్లాహి మినన్నారి అనగా నీవు అల్లాహ్ వైపు నుండి నరకం నుండి విముక్తిని పొందినవాడవు అని పిలిచారు. కావున ఆ రోజు నుండి వారు రజి అతీఖ్ అనే బిరుధుతో పిలువబడు చున్నారు.

అమీరు ష్షాకిరీన్ ఇది కూడ ఒక బిరుధు. అమీరుష్షాకిరీన్ యొక్క అర్థమేమనగా, కృతజ్ఞతలు తెల్పువారి నాయకుడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అధికముగా కృతజ్ఞతలు తెలపడం వలన వారికి అమీరుష్షాకిరీన్ అనే బిరుధు లభించినది. ఉమ్దతుల్ ఖారిలో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను అమీరుష్షాకిరీన్ అనే బిరుధుతో పిలిచేవారు.

మరల ఆదమే సాని అనే మరొక బిరుధు గలదు. హజ్రత్ అబూబకర్ రజి గారికి ఈ బిరుధును హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుగ్రహించారు. హుజూర్ అ హజ్రత్ అబూబకర్ రజిను ఆదమే సాని అని నిర్ధారించారు.

మరల ఖలీలుర్రసూల్ అను మరొక బిరుధు గలదు. చారిత్రక గ్రంథాలలో హజ్రత్ అబూబకర్ రజికు ఖలీలుర్రసూల్ అనే నామకరణం ఉన్నట్లు పేర్కొనబడింది. ఇందుకు హదీస్ గ్రంథాలలోని ఒక కథనాన్ని ఆధారము చేసుకున్నారు. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకవేళ నేను ఎవరినైన మిత్రునిగా చేసుకోదలచినచో అబూబకర్‌ను చేసుకుంటాను.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి గారి సంపద 40వేల దిర్హములు ఉండేవి. వారు రజి ఆ సంపద ద్వారా బానిసలను విడిపించేవారు. ముసల్మానులకు సహాయం చేసేవారు. చివరికి వారు మదీనాకు చేరుకునే నాటికి వారి వద్ద కేవలం 5వేల దిర్హములు మాత్రమే మిగిలినవి.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 డిసంబర్ 2021, (03 ఫతహ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

ఈ రోజు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన ప్రారంభించబడుతుంది. హజ్రత్ అబూబకర్ రజి పేరు అబ్దుల్లాహ్ కాగా, వారి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ ఆమిర్. పిలుచుకునే పేరు అబూబకర్. వారి బిరుధులు అతీఖ్ మరియు సిద్దీఖ్‌లు. వారు రజి ఏనుగుల దాడి జరిగిన 2 సంవత్సరాల 6 మాసాలకు 573 సంవత్సరంలో జన్మించారని చెప్పుకోవడం జరుగుతుంది. హజ్రత్ అబూబకర్ రజి పేరు అబ్దుల్లాహ్ కాగా, వారు రజి ఖురైష్‌లకు చెందిన బనూ తైమిమ్ బిన్‌ముర్ర తెగకు చెందినవారు. మూర్ఖత్వపు కాలంలో వారి పేరు అబ్దుల్ కఅబ అని నామకరణం చేయగా, దానిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్చుతూ అబ్దుల్లాహ్ అని నామకరణం చేశారు. వారి రజి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ ఆమిర్. వారిని పిలుచుకునే మరొపేరు అబూ ఖుహాఫ. వారి తల్లి గారి పేరు సల్మా బిన్త్ సఖర్ బిన్ ఆమిర్. వారిని ఉమ్ముల్ ఖైర్ అని కూడ పిలుస్తారు. మరొక కథనము ప్రకారం వారి రజి తల్లి పేరు లైలా బిన్త్ సఖర అని గలదు.

(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 91-92, అబ్దుల్లాహ్‌బిన్ అబి ఖుహఫా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 90, వ మిన్ బనీ తయిమ్ బిన్ మర్రత్ బిన్ కఅబ్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996) (ఉసదల్ ఘాబతు ఫి మఅరుఫతు స్సహాబతు, సంపుటి 3, పుట 204, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003)(అసాబహ్, సంపుటి 4, పుట 145, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు వంశ వృక్షము 7వ సంతతికి చెందిన ముర్ర అనే వ్యక్తి వద్ద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుస్తుంది. (హజ్రత్ అబూబకర్ సద్దీఖ్ ముహమ్మద్ హుస్సేన్ హైకల్, పుట 57 ఉర్దూ అనువాదం అంజుమ్ సుల్తాన్ షహబాజ్ బుక్ కార్నర్ షోరూమ్, జీహ్‌లుమ్)

అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి గారి తల్లి వంశ వృక్షము తల్లి వైపు నుండి తండ్రి వైపు నుండి ఇరువైపుల 6 సంతతి వద్ద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలుస్తుంది. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ కి జిందగీకే సునేహ్‌రి వాఖిఆతు, అబ్దుల్ మాలిక్ ముజాహిద్, పుట 29, ప్రచురణ దారుల్ ఇస్లాం)

అబుల్ ఖుహాఫా అనగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు తండ్రి గారి భార్య ఉమ్మే ఖైరాన్ గారి పిన్నాన్న కూతురు.

(అర్రోజుల్ అనఫ్, సంపుటి 1, పుట 430, ఇస్లాం అబీ బకర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ప్రథమ ముద్రణ.)

అనగా హజ్రత్ అబూబకర్ రజి తల్లి వారి తండ్రి పిన్నాన కుమార్తే అని అర్థం. హజ్రత్ అబూబకర్ రజి తల్లిదండ్రులు హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత కూడ చాలా రోజుల వరకు జీవించేయున్నారు. వారివురు తమ కుమారుని అనగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలాఅన్‌హు సంపదను వారసత్వంగా పొందారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన తరువాత ముందుగా వారి తల్లి మృతి చెందినది. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 7, పుట314-315, ఉమ్ముల్ ఖైర్ బిన్తే సఖర్, లఫ్జ్ అల్ ఖాఅ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి తండ్రి హిజ్రి 14వ సంవత్సరంలో 97 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. (అల్ అసాబ, సంపుటి 3, పుట 424, హుర్ఫ్ అల్ అయిను లఫ్జ్ ఉస్మాన్ బిన్ ఆమిర్ , దారుల్ ఫికర్ 2001)

హజ్రత్ అబూబకర్ రజి తల్లిదండ్రులు ఇరువురికి ఇస్లాంను స్వీకరించు భాగ్యము లభించినది.

అబూబకర్ రజి తండ్రి విశ్వసించు ఘటన ఈ విధముగా ఉన్నది. వారి తండ్రి మక్కా విజయం వరకు విశ్వసించలేదు. అప్పటి వరకు వారి చూపు కూడ

మందగించినది. మక్కా విజయ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాబా గృహంలో కి ప్రవేశించారు. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి తన తండ్రిని తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి ఇలా అన్నారు: ఓ అబూబకర్! నీవు ఈ వృద్ధాప్యపు నీ తండ్రిని ఇంటి వద్దనే ఉంచినచో బాగుండేది. నేనే స్వయముగా వారిని కలవడానికి వచ్చేవాడిని. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: ఓ రసూలుల్లాహ్! వీరు మీ సన్నిధికి రావడమే సరైన పద్ధతి గాని మీరు వీరికి కలవడానికి వెళ్ళడం కాదు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట కూర్చొబెట్టారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి యదపై చేయిపెట్టిఇలా అన్నారు: మీరు ఇస్లాంను స్వీకరించండి. ఫలితముగా మీరు సురక్షితముగా ఉంటారు. అలా అబుల్ ఖుహాఫ ఇస్లాంను స్వీకరించారు. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబతు లి ఇబ్నే హజర్ సంపుటి 4, పుట 374-375, జికర్ ఉస్మాన్ బిన్ ఆమిర్, అబూ ఖుహాఫ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు: అబుల్ ఖుహాఫను మక్కా విజయం రోజున తీసుకరావడం జరిగింది. వారి తల వెంట్రుకలు, గడ్డం సఘామ వలే తెల్లగా ఉన్నవి. సఘామా అనగా ఒక తెల్లని పూలు, ఇది పర్వత ప్రాంతంలో వికసిస్తుంది. మొత్తానికి వెంట్రుకలు తెల్లవిగా ఉన్నవి. గడ్డం కూడ తెల్లగా ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చూసి ఇలా అన్నారు: మరేదైన రంగులోకి మార్చుకోవచ్చును కదా?. అనగా రంగు వేసుకోవడం. రంగు వేసుకున్నచో బాగుటుంది. కాని నల్లని రంగు వేయకుము.

(సహి ముస్లిం, కితాబుల్ అదబ్, బాబ్ ఫి సబఘ్ అష్షరహ్ వ తఘీరష్షు అయిబ్, హదీస్ 3911, అనువాదం సంపుటి 11, పుట 198-199).

నల్లరంగు మంచికాదు అని దీని అర్థం కాదు. ఇంత వృద్ధాప్యంలో ముఖానికి నల్లటి రంగు అందముగా కనిపించకపోవచ్చును. మొత్తానికి హుజూర్ (స) తెల్లటి వెంట్రుకలకు రంగు వేసుకొమ్మని చెప్పారు.

హజ్రత్ అబూబకర్ రజి తల్లి ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించిన వారిలో పరిగణించబడుతారు. ఈ విషయాన్ని సీరత్ హల్బియాలో ఈ విధముగా పేర్కొనబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌ను ప్రారంభించినప్పుడు హుజూర్ (స) మరియు హుజూర్ (స) అనుచరులు చాటుమాటుగా అల్లాహ్ తాలాను ఆరాధించేవారు. అప్పటి వరకు ముసల్మానుల సంఖ్య 38 వరకు చేరింది. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మనం మస్జిదే హరామ్‌లోకి వెళ్ళుదాము అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) ఓ అబూబకర్! మనం సంఖ్యా పరంగా చాలా తక్కువగా ఉన్నాము అని అన్నారు. కాని హజ్రత్ అబూబకర్ రజి పదే పదే విన్నవించుకోవడం వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి ఖాన కాబా ప్రాంగణంలోకి వేళ్ళారు. అక్కడ హజ్రత్ అబూబకర్ రజి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొని ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి తమ ప్రసంగంలో ప్రజలను అల్లాహ్ మరియు అతని ప్రవక్తను స్వీకరించుమని ఆహ్వానించారు. ఇలా వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మొదటి ప్రసంగీకులుగా నిలిచారు. వారు ప్రజలను అల్లాహ్ వైపు ఆహ్వానించారు. అందుకు అన్యారుదులు హజ్రత్ అబూబకర్‌రజిను మరియు ముసల్మానులను కొట్టాడానికి వచ్చారు. చాలా దారుణంగా కోట్టారు. హజ్రత్ అబూబకర్ రజిను కాళ్ళ క్రింద వేసి త్రొక్కినారు. వారిని చాలా బాగా కొట్టారు. ఉత్బా బిన్ రబిఅ రెట్టింపు తోలుతో చేయించుకున్న తన చెప్పులతో హజ్రత్ అబూబకర్ రజిను కొట్టాడు. అతడు ఆ చెప్పులతో హజ్రత్ అబూబకర్ రజి ముఖముపై కొట్టాడు. ఫలితముగా వారి ముఖము వాపు వచ్చింది. ఆ వాపులో ముక్కుకూడ సరిగా కనిపించేది కాదు. ఆ తరువాత బనూ తైమీమ్ ప్రజలు పరుగెత్తుకుంటూ వచ్చారు. అన్యారాధుల నుండి హజ్రత్ అబూబకర్ రజిను కాపాడారు. బనూ తైమీమ్ ప్రజలు వారి రజిను ఒక దుప్పటిలో వారిని వేసుకొని తీసుకపోయారు. వారిని వారి ఇంటికి తీసుకెళ్ళారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందవచ్చునని వారు భావించారు. అంతగా కొట్టారు. ఆ తరువాత బనూ తైమీమ్ ప్రజలు తిరిగి మస్జిద్‌కు వచ్చారు. ఖాన కాబాకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఒకవేళ అబూబకర్ రజి మృతి చెందినచో మేము తప్పకుండా ఉత్బాను చంపుతాము. అతడే ఎక్కువగా కొట్టాడు. ఆ తరువాత వారందరు హజ్రత్ అబూబకర్ రజి ఇంటికి చేరుకున్నారు. వారి తండ్రి అబు ఖుహాఫ మరియు బనూ తైమీమ్ ప్రజలు వారి రజితో మాట్లాడదానికి ప్రయత్నించారు, కాని స్పృహ తప్పి ఉండడం వలన ఎలాంటి సమాధానం ఇవ్వలేక పోయారు. అలా ఆ రోజు సాయంత్రానికి వారు నెమ్మది నెమ్మదిగా మాట్లాడడం ప్రారంభించారు. ముందుగా వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు? అని అడిగి తెలుసుకున్నారు. కాని ప్రజలు వారి ప్రశ్నకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అందువలన వారు పదే పదే ఈ ప్రశ్ననే అడుగసాగారు. అప్పుడు వారి తల్లి ఇలా సమాధానం ఇచ్చింది. దేవుని ప్రమాణం! నీకు నీ మిత్రుడి గురించి ఏమియు తెలియదు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి తన తల్లితో ముందుగా నీవు హజ్రత్ ఉమర్ రజి సోదరి ఉమ్మే జమీల్ బిన్త్ ఖత్తాబ్ వద్దకు వెళ్ళుము, వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగి తెలుసుకొనుము అని అన్నారు. వాస్తవానికి ఉమ్మే జమీల్ రజి ముందుగానే ఇస్లాంను స్వీకరించినది. కాని వారు ఆ విషయాన్ని దాచిపెట్టారు. కావున హజ్రత్ అబూబకర్ రజి తల్లి ఉమ్మే జమీల్ బిన్తే ఖత్తాబ్ రజి వద్దకు చేరుకొని అబూబకర్ ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడుగుచున్నారు అని అడిగింది. అందుకు ఆమె నాకు ముహమ్మద్ ఎవరో తెలియదు, అబూబకర్ ఎవరో అంతకన్న తెలియదు అని సమాధానం ఇచ్చింది. ఆ తరువాత ఉమ్మే జమీల్ రజి నేను నీతో రావడానికి నీకు సమ్మతమేనా అని అడిగింది. అందుకు వారు అవును అని సమాధానం ఇచ్చారు. అలా ఉమ్మే జమీల్ రజి వారితో హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకున్నారు. వారు రజి గాయాలతో నేలపై పడి ఉండడాన్ని చూసి ఒక్కసారిగా అరుపులు పెడబొబ్బలు పెట్టింది. ఆపై ఇలా అన్నారు: నిన్ను ఇంతగా ఎవరైతే కొట్టారో వారు నిశ్చయముగా దుర్మార్గులు. అల్లాహ్ తప్పకుండా వారి నుండి ప్రతీకారం తీర్చుకుంటాడని నేను విశ్వసించుతున్నాను. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారిని ఇలా అడిగారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారు?. అందుకు ఉమ్మే జమీల్ రజి మీ తల్లి కూడ మన మాటలను వింటున్నది అని సమాధానం ఇచ్చింది. అందుకు వారి తల్లి నేను మీ విషయాలను ఎవరికి తెలుపను అని వాగ్దానం చేసింది. అప్పుడు ఉమ్మే జమీల్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమముగానే ఉన్నారు అని తెల్పింది. ఇప్పుడు వారు ఎక్కడ ఉన్నారు? అని హజ్రత్ అబూబకర్ రజి మరల ప్రశ్నించారు. అందుకు ఉమ్మే జమీల్ దారే అర్కమ్‌లో ఉన్నారు అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్నటు వంటి ఉన్నత అభిమానంను చూడండి. ఈ సమాధానం వినగానే హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడనంత వరకు నేను అన్నంను గాని, పచ్చి మంచినీళ్ళను గాని ముట్టను అని కూర్చున్నారు. హజ్రత్ అబూబకర్ రజి తల్లి మరల ఇలా తెలిపారు. మేము వారిని అనగా అబూబకర్ రజిను చాలా సమయం వరకు అడ్డుకున్నాము. ప్రజల రాకపోకలు తగ్గిన తరువాత, వీధులు ఖాళీగా ఉన్న సమయంలో మేము అబూబకర్ రజిను తీసుకొని బయలు దేరాము. అబూబకర్ రజి నన్ను ఆసరగా

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చొవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

చేసుకోని నడవడం ప్రారంభించారు. అలా మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాము. హజ్రత్ అబూబకర్ రజి చాలా బాధగా ఎక్కిఎక్కి పడి ఏడ్చారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి స్థితిని చూసి ప్రేమతో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజిను ముద్దు పెట్టుకున్నారు. ఆ తరువాత ముసల్మానులు కూడ హజ్రత్ అబూబకర్ రజిను ముద్దాడారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నా తల్లిదండ్రులు మీ కొరకు అర్పితులగుదురు గాకా!, నాకు ఎలాంటి బాధ లేదు. కాని నా ముఖముపై తగిలిన గాయాలే బాధిస్తున్నాయి. నా తల్లి తన కుమారుడిని చాలా బాగుగా చూసుకొంటుంది. ఇవి సంక్షిప్తమైన మాటలు. అల్లాహ్ తాలా మీ ద్వారా వారిని నరకం నుండి కాపాడుట కూడసాధ్యమవుతుంది. అనగా విశ్వసించగలదు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజి తల్లి కొరకు దుఆ చేశారు. ఆపై వారిని ఇస్లాంను స్వీకరించమని ఆహ్వానించారు. ఫలితముగా అబూబకర్ రజి తల్లి ఇస్లాంను స్వీకరించినది. (సీరతుల్ హల్బియతు, సంపుటి 1, పుట 418–419, బాబ్ ఇస్తఖఫాఉ సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్హాబ ఫి దారే అర్కమ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) ఈ విధముగా హజ్రత్ అబూబకర్ రజి తల్లి ఆరంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించినది.

హజ్రత్ అబూబకర్ రజి జననంను గూర్చి విభిన్న కథనాలు గలవు. వాటిలో ఇసాబ అనగా అనుచరుల జీవితంను గూర్చి ఒక ప్రామాణికమైన గ్రంథం ఉన్నది. దానిని అనుసరించి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఏనుగుల సైన్యం ధాడి చేసిన రెండు సంవత్సరాల ఆరు మాసాలకు జన్మించారు. (అల్ అసబా ఫిత్తమీజు స్సహాబ సంపుటి 4, పుట 145, అబ్దుల్లాహ్ బిన్ఉస్మాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005)

తారీఖే తబ్రీ మరియు తబ్ఖాతుల్ కుబ్రాలో ఏనుగుల సైన్యం దాఢి చేసిన 3 సంవత్సరాలకు జన్మించారని గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 151, జికర్ వసియ్యత్ అబూబకర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)( తారీఖే తిబ్రీ, సంపుటి 2, పుట 348, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

హజ్రత్ అబూబకర్ రజి బిరుధులను చూసినచో వారికి ఉన్నటు వంటి ప్రముఖ బిరుధులు ఒకటి అతీఖ్, రెండవది సిద్దీఖ్ . అతీఖ్ బిరుధు గల కారణమేమనగా, దానిని గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. అప్పుడు హుజూర్ (స) వారిని అంత అతీఖు ల్లాహి మినన్నారి అనగా నీవు అల్లాహ్ వైపు నుండి నరకం నుండి విముక్తిని పొందినవాడవు అని పిలిచారు. కావున ఆ రోజు నుండి వారు రజి అతీఖ్ అనే బిరుధుతో పిలువబడు చున్నారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ తస్మియత్ అతీఖన్, హదీస్ 3679).

కొందరు చరిత్రకారులు అతీఖ్ను బిరుధుగా కాకుండా హజ్రత్ అబూబకర్ రజి పేరుగా పేర్కొన్నారు. వారు ఇలా తెలిపారు. ఇది బిరుధు కాదు. వారి పేరు అని అంటారు. కాని ఇది సరికాదు. అల్లామా జలాలొద్దిన్ సుయూతి రహ్మ గారు తారీఖుల్ ఖులఫాలో ఇమాం నవవిని ఆధారము చేసుకొని హజ్రత్ అబూబకర్ రజిను పేరును అబ్దుల్లాహ్గా పేర్కొన్నారు. ఇది సరైనది. పేరుగాంచినది. కాని కొందరు మాత్రం అతీఖ్ను కూడ పేరుగా పేర్కొంటారు. కాని అధిక పండితులు ఏకాభిప్రాయంను కల్గియున్నదే వారి పేరు. అతీఖ్ కేవలం వారి బిరుధు మాత్రమే. పేరు కాదు. (తారీఖుల్ ఖులఫా, పుట 27, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1999).

సీరత్ ఇబ్నే హష్షామ్లో అతీఖ్ అనే బిరుధుకు గల కారణంను గూర్చి ఇలా తెలపడం జరిగింది. వారి ముఖ సౌందర్యం వలన, వారి ఆకర్షవంతమైన ముఖ కవలికల వలన వారిని అతీఖ్ అని పిలుచుకునేవారు. (సీరతున్నబవియ్యా లి ఇబ్నే హష్షామ ఇస్లాం అబూబకర్ వ మిన్ మఅఉ పుట 117, దారే ఇబ్నే హజం 2009)

సీరత్ ఇబ్నే హష్షామ్ విశ్లేషణలో అతీఖ్ అనే బిరుధుకు గల కారణాలను గూర్చి ఇలా తెలియపరిచారు: అతీఖ్ యొక్క అర్ధమేమనగా, అల్ హసను అనగా ఉత్తమ సుగుణాలు గలవాడు అని అర్థం. ఒక విధముగా చూసినచో వారు అవమానపు మరియు లోపాలకు చెందిన అలవాట్లనుండి కాపాడబడినారు. ఈ విధముగా కూడ చెప్పుకుంటారు. వారి తల్లికి పుట్టిన పిల్లలు ప్రాణాలతో ఉండేవారు కాదు. అందుకే వారి తల్లి ఒకవేళ తనకు కుమారుడు జన్మించినచో అతనికి అబ్దుల్ కఅబ అని నామకరణం చేస్తానని, అతనిని కఅబ కొరకు అంకితం చేస్తానని మ్రొక్కుకున్నది. కావున వారు ప్రాణలతో బయటపడి, యుక్త వయస్సుకు చేరుకున్నందున వారి పేరు అతీఖ్గా పడింది. అనగా వారు రజి మరణం నుండి మోక్షము పొందారని అర్థం. (అర్రోజుల్ అనఫ్ ఫి తఫ్సీరు సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, సంపుటి 1, పుట 430, ఇస్లాం అబూబకర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ప్రథమ ముద్రణ. )

పైన పేర్కొన్న కారణాలేవి గాకుండా అతీఖ్ అని పిలువబడుటకు అనేక కారణాలు గలవు. వారిని గూర్చి కొందరు ఇలా తెలిపారు: వారి రజి పుట్టుకను గూర్చి ఎవరు కూడ వ్రేలు ఎత్తి చూపని విధముగా ఉన్నందునే వారిని అతీఖ్ అని పిలువసాగారు. (అల్ ఇస్తియాబు ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 963, అబ్దుల్లాహ్ బిన్ అబూ ఖుహాఫతు, దారుల్ జీల్ బెహ్రూత్).

అతీఖ్ అనగా అనాధి లేదా పురాతనం అనే అర్థాలు కూడ గలవు. అందుకే హజ్రత్ అబూబకర్ రజిను అతీఖ్ అని పిలుస్తుంటారు. అనగా వారు రజి బాల్యం నుండే సత్కార్యములు, మంచి పనులు చేసేవారు. (అల్ అసాబ ఫిత్తమీజ స్సహాబ, సంపుటి 4, పుట 146, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005)

అదే విధముగా వారు ఇస్లాంను స్వీకరించుటలో, ఇతరులకు మంచి చేయుటలో త్వరగా ముందుకు రావడం వలన వారికి అతీఖ్ అనే బిరుధు లభించినది.

(ఉమ్దతుల్ ఖారి, కితాబుల్ బద ఉల్ ఖలఖు, బాబ్ మనాకిబుల్ ముహాజిరీన వ ఫజలహుం సంపుటి 16, పుట 260, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి, బెహ్రూత్ 2003).

రెండవ బిరుధు సిద్దీఖ్ గల కారణాలను ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఎందుకనగా సిద్దీఖ్ అని పిలువడం జరుగుతుంది. అల్లామా జలాలొద్దీన్ సుయూతి ఇలా వ్రాసారు: సిద్దీఖ్ విషయానికి వచ్చినచో ఈ బిరుధు వారి రజికి మూర్ఖత్వపు కాలంలో ఇవ్వడం జరిగింది. అనగా వారిలో ఉన్నటు వంటి నిజాయితి వలన వారి రజికి ఇచ్చారు. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజికు తెల్పునట్టి భవిష్యవాణులను గూర్చి అందరి కంటే ముందుగా వీరే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బలపర్చేవారు. అందుకే వారికి సిద్దీఖ్ అని నామకరణం చేయడమైనది. (తారీఖుల్ ఖులఫా జలాలొద్దీన్ సుయూతి, పుట 28–29, దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ 1999).

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: ఒకరాత్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను బైతుల్ ముఖద్దస్లో ఉన్నటు వంటి అక్సా మస్జీద్కు తీసుకపోవడం జరిగింది. అనగా ఇస్రాహ్ సంఘటనను గూర్చి తెలుపడం జరిగింది. ఉదయం వేళ ఈ విషయాన్ని గూర్చి ప్రజలు చర్చించుకోసాగారు. ఈ విషయాన్ని హుజూర్ (స) ప్రజలు తెలియజేయగా, కొందరు ప్రజలు హుజూర్ (స)ను విశ్వసించిన వారు, హుజూర్ (స)ను బలపర్చినవారు తిరస్కరించసాగారు. కొందరు బలహీన

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్య ముస్లిం జమాఅత్ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).

విశ్వాసులు ఉండేవారు. ఆ సమయంలో అన్యారాధులలో కొందరు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు పరుగెత్తుకుంటూ వచ్చారు. ఆపై ఇలా అన్నారు. నీకు నీ మిత్రున్ని గూర్చిన విషయం ఏమైనా తెలిసిందా? వారిని రాత్రి బైతుల్ ముఖద్దస్‌కు తీసుకెళ్ళారని వాగ్దానం చేస్తున్నారు. అని అన్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారితో నిజంగా వారు (స) ఇలాంటి వాగ్దానం చేశారా? అని అడిగారు. అందుకు వారు అవును చేశారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఒకవేళ వారు ప్రకటించినచో నిజాన్నే ప్రకటించారు. అందుకు ప్రజలు నీవు ఆ విషయాన్ని అనగా రాత్రి వేళ బైతుల్ ముఖద్దస్‌కు చేరుకొని ఉదయం కాక ముందే తిరిగివచ్చు విషయాన్ని బలపర్చుతున్నావా? అనిఅడిగారు. ఎందుకనగా ఈ బైతుల్ ముఖద్దస్ మక్కా నుండి సుమారు 1300 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అవును నేను ఆ విషయాన్ని కూడ బలపర్చుతున్నాను , ఇదేమి అసాధ్యమైన విషయం కాదని అని అన్నారు. ఆపై హజ్రత్ అబూబకర్ రజి ఇలా కూడ అన్నారు. ఉదయం సాయంత్రం అవతరించే ఆకాశ సందేశాల విషయంలో కూడ నేను హుజూర్ (స) ను బలపర్చుతున్నాను అని అన్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ అబూబకర్ రజి కు సిద్దీఖ్ అని నామకరణం చేయడమైనది.

(అల్ ముస్తద్రిక్ అలా సహియయిన్ లిల్ హాకిమి కుతుబుల్ మఅరుఫతు స్సహాబతు, సంపుటి 3, పుట 81, హదీస్ 4458, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)(ఇట్లస్ సీరతున్నబీ పుట 136).

హజ్రత్ అబూహురైరహ్ రజి గారి స్వతంత్ర బానిస అబూ వహ్హాబ్ ఇలా తెలిపారు:రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ రాత్రి నన్ను తీసుకెళ్ళారో అనగా ఇస్రా ఘటనలో ఆ రాత్రి నేను జిబ్రాయిల్ ఇలా అన్నాను. నా జాతి వారు నేను తెల్పునట్టి ఈ విషయాన్ని నమ్మరు. అందుకు జిబ్రాయిల్ ఇలా అన్నాడు: యుసద్దిఖుక అబూబక్‌రిన్ వ హువ స్సిద్దీఖు అనగా అబూబకర్ మిమ్ములను బలపర్చును. అతడు సత్యవంతుడు. ఈ కథనము తబ్ఖాతుల్‌కుబ్రాకు చెందినది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 127, అబూబకర్ సిద్దీఖ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్‌ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా తెలిపారు: " హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: ఇస్రా ఘటన జరిగినప్పుడు ప్రజలు భయభ్రాంతులకు గురై హజ్రత్ అబూబకర్ రజి వద్దకు చేరుకొని ఇలా అన్నారు: నీ మిత్రుడు ఏమని ప్రకటన చేస్తున్నాడోనీకు తెలుసా? అని అడిగారు. అందుకు వారు రజి ఏమని ప్రకటన చేస్తున్నాడు? అనిఅడిగారు. అందుకు ఆ ప్రజలు రాత్రి బైతుల్ ముఖద్దస్ వరకు వెళ్ళివచ్చారటా! అని సమాధానం ఇచ్చారు. " హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి వ్రాస్తున్నారు." ఒకవేళ మేఅరాజ్ ప్రయాణం కూడ హుజూర్ (స) ఇస్‌రహ్‌తో చేసి ఉన్నట్లయితే " అనగా ఒకసారి చెప్పినచో లేదా ఒకే సారి ప్రయాణించినచో " అవిశ్వాసులు తప్పకుండా ఈ విషయంలో అల్లరులు చేసేవారు. కాని వారు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రివేళ బైతుల్ ముఖద్దస్‌కు వెళ్ళివచ్చినట్లు తెల్పినాడని మాత్రమే సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనను బలపర్చినప్పుడు ఆ ప్రజలు మీరు ఈ అసాధ్యమైన విషయాన్ని బలపర్చుతున్నారా? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి నేను ఉదయం మరియు సాయంత్రం ఆకాశం నుండి అవతరించు దైవవాణిని కూడ బలపర్చుతున్నాను అని వారికి సమాధానం ఇచ్చారు. "

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 286).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుకు సిద్దీఖ్ అనే బిరుధు ఇవ్వడానికి గల కారణం వారిలో ఏలాంటి మహత్యములు ఉన్నాయో అల్లాహ్‌యే బాగుగా ఎరుగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుకు ఉన్నటు వంటి ప్రత్యేకత వారి మనస్సులో ఉన్నటు వంటి విశిష్టతవలనే దక్కింది. కావున ఒకవేళ మనం వారిని పరిశీలన దృష్టితో చూసినచో హజ్రత్ అబూబకర్ రజి చూపించిన సత్యతకు ఉదాహరణ మరెక్కడ కనిపించదు. వాస్తవమేమనగా ఒకపై ఏ కాలంలోనైన ఏ వ్యక్తి అయినా సత్యత యొక్క మహత్యములన్నింటిని పొందాలనుకున్నచో వారు తమ స్వభావంలో హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను సృష్టించుకోవడం తప్పనిసరి. ఇందుకు కోసం సాధ్యమైనంత వరకు వారుకృషి చేయాలి. ఆపై శక్తి ఉన్నంత వరకు దుఆలు కూడ చేసుకోవాలి. ఎప్పటి వరకైతే అబూబకర్ స్వభావపు ప్రభావంను తనపై ప్రభావితం చేసుకోనంత వరకు మరియు ఆ నడవడికను అనుసరించనంత వరకు సత్యవంతుల మహత్యములను పొందలేరు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 372-373).

అతీఖ్ మరియు సిద్దీఖ్‌యే గాకుండా హజ్రత్ అబూబకర్ రజికు మరికొన్ని బిరుధులు గలవు. ఉదా॥ ఖలీఫతు రసూలిల్లాహి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ను ఖలీఫతు ర్రసూల్ అని కూడ పిలుస్తారు. ఈ క్రమంలోనే మరొక కథనము గలదు. ఒక వ్యక్తి హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు: ఓ ఖలీఫతుల్లాహ్! ఓ అల్లాహ్ యొక్క ఖలీఫా! అందుకు వారు రజి ఖలీఫతుల్లాహ్ అని నన్ను పిలవకండి, ఖలీఫతు ర్రసూల్ అని పిలవండి అని అన్నారు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా అని పిలవండి. నేను కూడ సంతోషిస్తాను.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 137, జికర్ బైఅతు అబీబకర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సహి బుఖారి విశ్లేషణను అల్లామ్ బదరొద్దీన్ అయినా గారు ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్‌కు ఖలీఫతుర్రసూల్ అనే బిరుధు ఉన్నట్లుగా చరిత్ర కారులందరు ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారు. (ఉమ్దతుల్ ఖారి, కితాబుల్ బద ఉల్ ఖలఖ్, బాబ్ మనాకిబ్ అల్ ముహాజీరీన వ ఫజలహుం సంపుటి 16, పుట 260, దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 2003)

కాని వాస్తవమేమనగా, హజ్రత్ అబూబకర్ రజి గారి ఈ బిరుధు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత వారు రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత ఇవ్వబడింది. అందుకే మనం ఈ బిరుధు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నాటిదని చెప్పలేము. ఇది తరువాత కాలపు విషయం. ప్రజలు ఇలా పేరు పెట్టారు. వారు రజికూడ తన కోసం ఈ పేరును ఇష్టపడ్డారు.

అవ్వాహున్ ఇది కూడ ఒక బిరుధు. దీని అర్థమేమనగా చాలా సున్నితత్వం గల, మృదు తత్వం గల, విధేయత గల వ్యక్తి అని అర్థం. త్తబ్ఖాతే కుబ్రాలో ఇలా గలదు: హజ్రత్ అలీ రజి మెంబర్‌పై నిలబడి తెల్పుచుండగా నేను విన్నాను. కథకుడు ఇలా తెల్పుచున్నాడు. హజ్రత్ అలీ రజి మెంబర్‌పై నిలబడి ఇలా అన్నారు: చాలా శ్రద్ధగా వినండి! హజ్రత్ అబూబకర్ రజి చాలా సున్నితమైన , మృదు స్వభావపు, విధేయత గల మనిషి. మరల శ్రద్ధగా వినండి. అల్లాహ్ తాలా హజ్రత్ ఉమర్ రజికు మంచితనంను అనుగ్రహించాడు, కావున వారు మంచివారిగా నిలిచారు. (అత్తబ్ఖాతుల్‌కుబ్రా, సంపుటి 3, పుట 127, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012).

అమీరు ష్షాకిరీన్ ఇది కూడ ఒక బిరుధు. అమీరుష్షాకిరీన్ యొక్క అర్థమేమనగా, కృతజ్ఞతలు తెల్పువారి నాయకుడు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి అధికముగా కృతజ్ఞతలు తెలపడం వలన వారికి అమీరుష్షాకిరీన్ అనే బిరుధు లభించినది. ఉమ్దతుల్ ఖారిలో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను అమీరుష్షాకిరీన్ అనే బిరుధుతో పిలిచేవారు. (ఉమ్దతుల్ ఖారి, కితాబ్ బదుల్ ఖలఖ్, బాబ్ మనాకిబుల్ ముహాజీరీన వ ఫజలిహిం సంపుటి 16, పుట 260, దారుల్ అహ్యా అత్తారసుల్ అరబి బెహ్‌రూత్ 2003).

సాని ఇస్‌నైని అనే మరొక బిరుధు గలదు: హజ్రత్ అబూబకర్ రజిను అల్లాహ్ తాలా సానిఇస్‌నైని అనే పేరుతో పిలిచాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఇల్లా తన్‌సురూహు ఫఖద్ నసరహుల్లాహు ఇజ్ అఖ్‌రజహు ల్లజీన కఫరూ సానియస్‌నైని ఇజ్ హుమా ఫిల్ ఘారి ఇజ్ యఖూలు లిసాహిబిహి లా తహ్‌జన్ ఇన్నల్లాహ మఅనా ఫఅన్‌జల ల్లాహు సకీనతహు అలైహి (తౌబహ్: 40). అనగా మీరు ఇతనికి (ప్రవక్తకు)సహాయం చేయకున్నను అల్లాహ్ (ఇంతకు ముందు కూడ) అవిశ్వాసమును అవలంభించిన వారి నుండి అతనిని, అతడు ఇద్దరిలో ఒకడుగా ఉన్నప్పుడు (స్వస్థలము నుండి) వెడల గొట్టబడినప్పుడు అతనికి సహాయము చేసియున్నాడు. అప్పుడు అతడు తన సహచరునితో వారిద్దరు గుహలో నున్నప్పుడు దు:ఖించకుము. నిశ్చయముగా అల్లాహ్ మన ఇద్దరితో ఉన్నాడని చెప్పుచుండెను. కనుక అల్లాహ్ అతనికి తన సహాయము అవతరింపజేసెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

అల్లాహ్ తాలా కష్టకాలంలో మరియు ఇబ్బంది పరిస్థితులలో తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వారు రజి ద్వారా మనశ్శాంతిని చూకూర్చినాడు. ఆపై స్విద్దీఖ్ అనే పేరుతో మరియు నబీ సఖీలైన్ (స) అనే బిరుధుతో సత్కరించాడు. అల్లాహ్ తాలా వారికి సానియస్‌నైని అనే కిరీటంతో సత్కరించాడు. ఆపై తన ప్రత్యేకమైన దాసులలో ఒకరిగా ఎన్నుకున్నాడు. .. సానియస్‌నైని అనే బిరుధు సత్కరించబడిన మరొకరు ఎవరైన ఉన్నట్లుగా, అదే విధముగా ప్రవక్త యొక్క ఇరులోకాల శ్రేయోభిలాషి అని నామకరణం చేయబడిన వారున్నట్లు మీకు తెలుసా?. అదే విధముగా ఇన్నల్లాహ్ మఅనా అనే వైభవోపేతమైన బిరుధులో భాగస్వాములను చేసినట్లు, వారిని ఇరువురు సహాయకులలో ఒక సహాయకుడిగా మరొకరిని నిర్ధారించినట్లుగా మీకు తెలుసా?. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ మహోన్నతుడిని ప్రశంసించినట్లుగా మరొకరిని ప్రశంసించినట్లు మీకేమైనా తెలుసా?. వారి గోప్య స్థితిగతులలో నుండి అన్ని రకాల సంశయాలను దూరం చేసినట్లుగా, అదే విధముగా కేవలం అనుమాన స్పథ ఆంశాలతో గాకుండా పూర్తి ఆధారాలతో వారు దైవాస్థానంలో స్వీకరించిబడిన వారని నిరూపించబడినట్లు మీకు తెలుసా?. దేవుని ప్రమాణం! ఇలాంటి స్పష్టమైన ప్రస్తావన మరియు పరిశోదనల ద్వారా నిరూపితమై హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజికు ప్రత్యేకించబడినట్లుగా నేను రబ్బిబైఅతే అతీఖ్ పుటలలో మరెవరి కోసం ప్రత్యేకించబడినట్లుగా నేను చూడలేదు. కావున ఒకవేళ మీరు నా మాటలలో ఏ మాత్రం సంశయం ఉన్నాకూడ లేదా నేను హక్కును దాటి ప్రస్తావించుచున్నట్లుగా అనిపించినచో, పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా మీరు మరొకరిని చూపించగలరు. ఒకవేళ మీరు సత్యవంతులే అయినచో పవిత్ర్ ఖుర్‌ఆన్ మరొక వ్యక్తిని గూర్చి ఇంత స్పష్టముగా తెల్పినచో చూపించుము." (సిర్రుల్ ఖిలాఫ ఉర్దూ అనువాదం పుట 60, 63-64) సిర్రుల్ ఖిలాఫాలో హుజూర్ అ మరల ఇలా వ్రాసారు:

మరొక బిరుధు సాహెబుర్రసూల్ కూడ గలదు. దీని అర్ధమేమనగా, రసూలుల్లాహ్ యొక్క సన్నిహితుడు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: వారు ఒక సమూహంతో మీలో ఎవరు తౌబహ్ అధ్యాయమును పఠిస్తారు? అని అడిగారు. అందుకు ఒక వ్యక్తి నేను పఠిస్తాను అని సమాధానం ఇచ్చాడు. ఆ వ్యక్తి ఇజ్ యఖూలు లిసాహిబిహీ లా తహ్‌జన్ అనగా అతడు తన సన్నిహితుడితో నీవు ఆందోళన చెందకుము అని అన్నాడు అనే సూక్తి వరకు చేరుకోగా హజ్రత్ అబూబకర్ రజి ఏడ్వసాగారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! నేనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సన్నిహితుడిని. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 56, బాబ్ అర్జ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

మరల ఆదమే సాని అనే మరొక బిరుధు గలదు. హజ్రత్ అబూబకర్ రజి గారికి ఈ బిరుధును హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుగ్రహించారు. హుజూర్ అ హజ్రత్ అబూబకర్ రజిను ఆదమే సాని అని నిర్ధారించారు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఒక లేఖలో ఈ విధముగా పేర్కొన్నారు. " అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇస్లాం యొక్క ఆదమే సాని . అదే విధముగా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ మరియు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుమాలు ఒకవేళ ధర్మంలో సత్యవంతులు కానిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏదేని సూక్తి ని అల్లాహ్ వైపు నుండి వచ్చినదని నిరూపించుటకు నేడు మనకు కష్టమయ్యేది." (మక్తూబాతే అహ్మద్, సంపుటి 2, పుట 151, లేఖ సంఖ్య 2, లేఖ హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ గారికి. ప్రచురణ రబ్వా).

సిర్రుల్ ఖిలాఫాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. దాని అనువాదం ఇలా గలదు: దేవుని ప్రమాణం! వారు రజి ఇస్లాం కొరకు ఆదమేసాని, మరియు ఖైరుల్ అనామ్ (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) తేజస్సులకు మొదటి ప్రతిరూపం వంటివారు." (సిర్రుల్ ఖిలాఫతు ఉర్దూ అనువాదం, పుట 51-52).

మరల ఖలీలుర్రసూల్ అను మరొక బిరుధు గలదు. చారిత్రిక గ్రంథాలలో హజ్రత్ అబూబకర్ రజికు ఖలీలుర్రసూల్ అనే నామకరణం ఉన్నట్లు పేర్కొనబడింది. ఇందుకు హదీస్ గ్రంథాలలోని ఒక కథనాన్ని ఆధారము చేసుకున్నారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకవేళ నేను ఎవరినైన మిత్రునిగా చేసుకోదలచినచో అబూబకర్‌ను చేసుకుంటాను. ఈ అంశంను గూర్చి సహి బుఖారిలో ఈ విధముగా గలదు: హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి ఘుడియలలో ఈ విధముగా తెలిపారు: ఒకవేళ నేను ఎవరినైన మిత్రుడిని చేసుకున్నచో తప్పకుడా హజ్రత్ అబూబకర్ రజినే మిత్రుడిగా చేసుకుంటాను. కాని ఇస్లామీయ మిత్రుత్వం అన్ని కంటే గొప్పది. ఈ మస్జిద్‌లో ఉన్నటు వంటి అన్ని కిటికీలను మూసివేయండి. కాని అబూబకర్ కిటికీని తప్ప. (సహి బుఖారి, కితాబు స్వలాతు, బాబ్ అల్ ఖౌఖతు వల్ మమ్‌ర ఫిల్ మస్జిద్, హదీస్ సంఖ్య 467).

మన పరిశోధన బృందం కూడ ఇక్కడ ఒక ప్రశ్నను లేవనెత్తినది. వారి ప్రశ్నకూడ సరైనదే. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా ఒకవేళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరినైన మిత్రుడిని చేసుకున్నచో హజ్రత్ అబూబకర్ రజిను చేసుకునేవారు. కాని చేసుకోలేదు. ఈ ఆంశాన్ని గూర్చిన వివరణ ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఇచ్చారు. ఈ క్రమంలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ వాక్యమును అనగా ఒకవేళ నేను ఎవరినైన మిత్రుడిని చేసుకున్నచో హజ్రత్ అబూబకర్ రజిను మిత్రుడిగా చేసుకునేవాడిని వివరిస్తూ ఇలా తెలిపారు: " ఈ వాక్యము వివరించబడునది. హజ్రత్ అబూబకర్ రజిను హుజూర్ స మిత్రుడిగా భావించుకున్నారు. అలాంటప్పుడు దీని అర్ధమేమిటి?. వాస్తవమేనగా, మిత్రుత్వం, కలివిడి అనేవి నరనరాలలో ఇమిడిపోవునవి. అవి అల్లాహ్ తాలాకే చెందునవి, అతని కొరకే ప్రత్యేకించబడినవి. ఇతరులతో కేవలం సోదరత్వం, సాన్నిహిత్యం మాత్రమే ఉంటుంఁ. ఖుల్లత్ అనగా లోనికి ఇమిడిపోవు అని అర్ధమునిచ్చును. అనగా ఖుల్లత్ యొక్క ఉన్నతమైన గుర్తింపు దాని ఉన్నతమైన స్థానమే. ఏ విధముగానైతే యూసూఫ్ జులైఖాలో ఇమిడిపోయాయి. ఈ అర్థాన్నే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వాక్యములో తెలిపారు. అల్లాహ్ తాలా పట్ల ఉండే అభిమానంలో ఎవరికి స్థానం ఉండదు. కాని ప్రపంచంలో ఎవరినైన మిత్రుడిగా చేసుకోదలచినచో అబూబకర్ రజి మిత్రుడిగా ఉండును."

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 277)

అల్లాహ్ తాలాకు ఒక ప్రత్యేక స్థానము ఉన్నది. అలాంటి స్థానము మరెవరికి దక్కదు. కాని ఈ ప్రపంచంలో ఎవరైన స్నేహితుడున్నచోఅతడు అబూబకర్. అనగా సేహ్నం ఉన్నది. కాని అల్లాహ్ తాలా తో ఉండే సేహ్నాహానికి భిన్నముగా చూసినచో అలాంటి సేహ్నం కాదు. అల్లాహ్ తాలాతో స్నేహం చేసినట్లుగా ప్రపంచ ప్రజలతో స్నేహం చేయడమనేది ఒక ప్రవక్తకు ప్రత్యేకించి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏ మాత్రం సాధ్యం కాదు. అందుకు ఒప్పుకోరుకూడ. కాని ప్రాపంచిక పరంగా సాధ్యమైనంత మేరకు ఆ స్థాయికి అందరి కంటే ఎక్కువ అర్హులు అబూబకర్ అని మరల వారు అ తెల్పినారు.

వారి రజి ప్రత్యేకమైన పేరు ఏమిటి?. హజ్రత్ అబూబకర్ రజి ప్రత్యేకమైన నామము అబూబకర్. ఇందుకు ఒకటికంటే ఎక్కువ కారణాలను పేర్కొనడం జరిగింది. కొందరి దృష్టిలో బకర్ అనగా యువ ఒంటెను పిలుస్తారు. వారి రజికు ఒంటెలను పెంచి పోషించడం, వాటి మంచి చెడులను చూడడం వంటి వాటిలో చాలా అనుభవం మెలుకువలు ఉన్నందున వారిని అబూబకర్ అని పిలిచేవారు. బకర్ అనగా త్వరగా అనే మరొక అర్ధం కూడ గలదు. ముందుకు వెళ్ళడం అని

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka. E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అభిలాషించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

కూడ గలదు. కొందరి దృష్టిలో వారు అందరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించారు కావున వారికి ఈ పేరు వచ్చింది. ఇన్నహు బక్కర ఇలాల్ ఇస్‌లామి ఖబ్‌ల ఘైరిహీ అనగా వారు ఇతరుల కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించుటలో ముందుడగు వేశారు. (అష్రమ్ ముబష్షిరహ్ బషీర్ సాజిద్ పుట 41, అల్ బదర్ పబ్లికేషన్స్ ).

అల్లామా మఖ్‌షరి ఇలా వ్రాసారు:వారు రజి పావనమైన సుగుణాలలో ఇబ్‌తికార్ ముందు ఉండడం వలన వారికి అబూబకర్ అని నామకరణం చేశారు. (సీరతుల్ హలబియా సంపుటి1, పుట 390, బాబ్ జికర్ అవ్వలున్నాస్ ఈమానన్ బిహి సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

హజ్రత్ ఆయిషా రజి వారి రూపురేఖలను గూర్చి ఇలా తెలిపారు: వారు ఒక అరబ్‌కు చెందిన వ్యక్తిని చూశారు. వారు కాలినడకన నడుస్తున్నారు. ఆ సమయంలో వారు తమ ప్రత్యేక గది ముంగిలిలో ఉన్నారు. వారు రజి ఇలా తెలిపారు. ఆ వ్యక్తి పోలికలు హజ్రత్ అబూబకర్ రజితో కలిసినట్లుగా నేను మరెవరిని కూడ చూడలేదు. కథకుడు మరల ఇలా తెలిపాడు. మీరు మా కోసం హజ్రత్ అబూబకర్ రజి రూపురేఖలను గూర్చి తెలుపండి అని కోరగా, హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఎరుపు రంగులో ఉంటారు. బక్క పల్చగా ఉండారు. చెంపలకు మాంసం తక్కువగా ఉంటుంది. నడుము కొంచం ఉబ్బినట్లుగా వంగినట్లుగా ఉంటుంది. వారి లుంగి కూడ నడుముపై నిలిచేది కాదు. క్రిందికి జారిపోయేది. ముఖములో కూడ మాంసం తక్కువగా ఉంటుంది. కన్నులు లోనికి ఉంటాయి. నొసలు పెద్దగా ఉంటుంది. (అత్తబ్బాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 140, అబూబకర్ అస్సిద్దీఖ్ వ మిన్ బనీ తైమిమ్ బిన్ ముర్ర బిన్ కఅబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

సహి బుఖారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు: వారు రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే గర్వంతో తన దుస్తువులనుక్రిందికి వ్రేలాడుతూ నడుస్తుంటారో అల్లాహ్ తాలా ప్రళయ దినమున వారివైపు కన్నెత్తి చూడడు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నా దుస్తువులు ఒకవైపు ఢీలాగా ఉండేవి. అనగా ఒకవైపు వదులుగా ఉండేవి. కావున ఆ దుస్తువులు క్రిందికి జారిపోయేవి. అంతేగాని ప్రత్యేకముగా వాటి వైపు శ్రద్ధ చూపితే తప్ప. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నీవు గర్వంతో అలా ధరించడం లేదు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ ఖౌలున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం లౌ కుంతు ముతఖజన్ ఖలీలన్ హదీస్ 3665) ఇది సరైనదే. ఇందులో తప్పులేదు.

హజ్రత్ అబూబకర్ రజి గోరింటాకు మరియు కతమ్ అనే వాటితో రంగు వేసుకునేవారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ బాబ్ షబిహీ సల్లల్లాహు అలైహి వసల్లం కథనపు సంఖ్య 6073)

కతమ్ అనే మొక్క పర్వత ప్రాంతాలలో మెలుస్తుంది. అదే విధముగా దానిని వసమా అనే మరోక దానితో కలిపి వేసుకునేవారు. వాటి వలన వెంట్రుకలు నల్లవిగా మారేవి. (లిసానుల్ అరబ్, కతమ్ పదం)

ఇస్లాంను స్వీకరించుటకు ముందు హజ్రత్ అబూబకర్ రజి వృత్తిని గూర్చి మరియు ఖురైష్‌లలో వారి ఉన్నటువంటి ప్రాముఖ్యతను గూర్చి తారీఖే తబ్రీలో ఇలా పేర్కొన్నారు. హజ్రత్ అబూబకర్ రజి తమ జాతిలో ఆమోధయోగ్యులు, అభిమానలు. వారు రజిసున్నితత్వం గలవారు, ఖురైష్‌ల వ్యవహారశైలిని, మంచి చెడులనుగూర్చి ఇతరుల కంటే ఎక్కువ అవగాహన కల్గిన వారు. వారు రజి వ్యాపారం చేసేవారు. ఉన్నతమైన సుగుణాలు, సత్కార్యపు స్వభావం గలవారు. వారి రజి జాతి ప్రజలు వారిలోఉన్నటు వంటి అనేక విశిష్టతల వలన వారి వద్దకు వచ్చేవారు, వారిని అభిమానించేవారు. అనగా వారి రజికు ఉన్నటు వంటి విజ్ఞానం వలన, వారి రజికు ఉన్నటు వంటి అనుభవం వలన, వారు రజిఏర్పాటు చేసే మంచి సమావేశాల వలన. (తారీఖే తబ్రీ, సంపుటి 1, పుట 540-541, తారీఖే, మా ఖబల్ హిజ్రత్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

ముహమ్మద్ హుస్సేన్ ఇలా వ్రాసారు: ఖురైష్‌జాతి మొత్తం వ్యాపారం చేసేది. ఆ జాతికి చెందిన ప్రతి వ్యక్తి ఆ వ్యాపారంలోనే నిమగ్నమైపోయేవారు. కావున హజ్రత్ అబూబకర్ రజికూడ యువకుడైన తరువాత బట్టల వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ వ్యాపారంలో వారు అసాధరణమైన పేరు ప్రఖ్యాతలను గడించారు. కావున వారు మక్కాలో చాలా వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకున్న వ్యాపారులలో ఒకరుగా నిలిచారు. వ్యాపార విజయంలో వారికి ఉన్నటు వంటి ప్రతిభ, ప్రత్యేక దృష్టి, అసాధారణ గుణగణాలను గూర్చి ప్రత్యేకను సంతరించుకున్నాయి. (హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ అక్బర్ రజి ముహమ్మద్ హుస్సేన్ హైకల్, అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పాని పత్, పుట 41, ఇల్మ్ వ ఇర్ఫాన్ ప్రచురణ లాహోర్, 2004).

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి గారి సంపద 40వేల దిర్హములు ఉండేవి. వారు రజి ఆ సంపద ద్వారా బానిసలను విడిపించేవారు. ముసల్మానులకు సహాయం చేసేవారు. చివరికి వారు మదీనాకు చేరుకునే నాటికి వారి వద్ద కేవలం 5వేల దిర్హములు మాత్రమే మిగిలినవి. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ, సంపుటి 4, పుట 148, జికర్ అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

ఇస్లాం కంటే పూర్వపు కొన్ని ఘటనలు గలవు. హజ్రత్ అబూబకర్ రజి తమ అమితమైన సంపద మరియు ఉన్నతమైన సుగుణాల కారణంగా ఖురైష్‌లలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని పొందినారు. వారు రజి ఖురైష్‌ల నాయకులలో ఒకరు. వారి నుండి సలహాలు కూడ తీసుకునేవారు. వారు రజి అందరి కంటే ఎక్కువ పవిత్రత, మరియు పుణ్యత్ములలో ఒకరు. వారు రజి నాయకులుగా, గౌరవనీయులుగా, దానకర్తగా పేరుగాంచారు. తమ సంపదను అధికముగా ఖర్చుచేసేవారు. తమ జాతి ప్రజలందరి మన్ననలను చురగొన్నవారు, అభిమానం గలవారు. మంచి మిత్రులు గలవారు. వారు రజి కలల అర్ధాలకు చెందిన విజ్ఞానంలో ఇతరుల కంటే ఎక్కువ పరిజ్ఞానం గలవారు. అనగా వారి రజికి చాలా విజ్ఞానం ఉండేది. కలలకు అర్థాన్ని చెప్పు పరిజ్ఞాన వండితుడిగా పేరుగాంచిన ఇబ్నే సేరైన్ ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఈ సమాజంలో అందరి కంటే ఎక్కువ కలల అర్ధాలను తెలిపే విజ్ఞాన వంతులు. వారు ప్రజలలో అందరి కంటే ఎక్కువ అరబ్ ప్రజల వ్యవహార శైలిని అర్ధం చేసుకున్నారు.

జుబైర్ బిన్ ముత్‌ఇమ్ మానవులను అర్ధం చేసుకోవడంలో, కలల అర్థాన్ని తెలియజేయడంలో నేర్పరి అయినప్పటికి వారు ఇలా తెలిపారు. నేను వ్యక్తులను గుర్తించు విద్యను హజ్రత్ అబూబకర్ రజి ద్వారా నేర్చుకున్నాను. ప్రత్యేకించి ఖురైష్‌ల పుట్ట పుర్వోత్తరాలను గూర్చి. ఎందుకనగా హజ్రత్ అబూబకర్ రజి ఖురైష్‌లలో, ఖురైష్‌ల పూర్వికులను గూర్చి వారి మంచి చెడులను గూర్చి, వారి వ్యవహార శైలిని గూర్చి ఇతరుల కంటే ఎక్కువ పరిజ్ఞానాన్ని కల్గియున్నారు. అయినా కూడ వారు రజిఖురైష్‌ల చెడులను గూర్చి ఎక్కడ ప్రస్తావించేవారు కాదు. అనగా హజ్రత్ అబూబకర్ రజి చెడును గూర్చి మాట్లాడేవారు కాదు. ఈ కారణం చేతనే వారు హజ్రత్ అఖీల్ బిన్ అబూ తాలిబ్ కంటే ఎక్కువ ఖురైష్‌లలో ఆమోధయోగ్యులుగా నిలిచారు. హజ్రత్ అఖీల్ రజి హజ్రత్ అబూబకర్ రజి తరువాత ఖురైష్‌ల పూర్వికులను గూర్చి, వారి వ్యవహార శైలిని, వారి మంచి చెడుల అవగాహనను ఇతరుల కంటే అధికముగా కల్గియున్నప్పటికి వారు అనగా హజ్రత్ అఖీల్ ఖురైష్‌ల అభిమాని కాలేక పోయారు. ఎందుకనగా వారు ఖురైష్‌ల తప్పులనుకూడ ప్రస్తావించేవారు. హజ్రత్ అఖీల్ రజి పుట్టు పూర్వోత్తరాలను, అరబ్‌ల స్థితి గతులను, సంఘటనలను గూర్చి తెలుసుకోవడానికి మస్జిద్‌నబ్వీలో హజ్రత్ అబూబకర్ రజి వద్ద కూర్చునేవారు.

మక్కా వారి దృష్టిలో హజ్రత్ అబూబకర్ రజి వారి ప్రజలలో అందరి కంటే గొప్పవారు. కావున వారికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా కూడ వారు వెంటనే వారి రజి ను సహాయం కోరేవారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 1, పుట 390, బాబ్ అవ్వలున్నాస్, ఈమానన్ బిహి సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

మక్కాలో నివసించే తెగల వారందరికి కాబ వలన ఏదో ఒక ప్రత్యేకత ఉండేది. వారికి ఒక ప్రత్యేకమైన బాధ్యత ఉండేది. బనూ అబ్దుల్ మున్నాఫ్ వారికి హాజీలకు మంచినీటిని ఏర్పాటు చేయడం, వారికి సౌకర్యాలను కల్పించడం వంటి బాధ్యతలు ఉండేవి. బనూ అబ్దుద్దార్ వారికి యుద్ధ సమయంలో పతాకంలు పట్టుకోవడం, కాఅబ యొక్క గుమ్మం మరియు దారున్నిద్వాను ఏర్పాటు చేయడం వంటి బాధ్యతలు ఉండేవి. సైన్యానికి నాయకత్వం వహించడం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రి తెగవారైన బనూ మఖ్జూమ్ వారికి బాధ్యతలు ఉండేవి. ప్రతికార చర్యలు మరియు పరిహారంను సేకరించడం వంటివి హజ్రత్ అబూబకర్ రజి తెగవారైన

బూ తైమిమ్ బిన్ ముర్ర వారి బాధ్యతలుగా ఉండేవి. హజ్రత్ అబూబకర్ రజి యవ్వనంలోకి అడుగు పెట్టిన తరువాత ఈ బాధ్యతలకు వీరికి అప్పగించబడ్డాయి. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి , ముహమ్మద్ హుస్సేన్ హైకల్, పుట 59)

హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజి ఏ విషయంలోనైన పరిహారంను నిర్ణయించినచో మిగిలిన ఖురైషులందరు దానిని అంగీకరించేవారు. వారి తీర్మాణాన్ని గౌరవించేవారు. ఒకవేళ వారు కాకుండా మరేవరైన పరిహారంను నిర్ణయించినచో ఖురైషులు దానిని పరిగణలోకి తీసుకునేవారు కాదు. దానిని ఆమోదించేవారు కూడ కాదు. (ఉసదుల్ ఘాబా, ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 311, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008).

హిల్ఫుల్ ఫుజూల్ లో హజ్రత్ అబూబకర్ రజికూడ సభ్యులే. ఈ సంస్థ పేదలకు సహాయం అందించడం, పీడితులకు అండగా నిలబడడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేది. " పురాతన కాలపు అరబ్‌లలో కొందరు సహృదయులకు ఈ ఆలోచన తట్టింది. అనగా మనం కలసి కట్టుగా వాగ్దానం చేద్దాం, న్యాయ అర్హుడికి న్యాయాన్ని చేకూర్చడంలో సహాయకులుగా నిలుద్దాం, దుష్టుల నుండి పీడుతులను కాపాడుదాం. న్యాయాన్ని అరబిభాషలో ఫజల్ అని కూడ అంటారు కావున దాని బహువచనం ఫుజూల్ గా మారింది. అందుకే ఈ ఒప్పందానికి హిల్ఫుల్ ఫుజూల్ అని పేరు పెట్టారు. మరి కొన్ని కథనాల ప్రకారం ఈ ఒప్పందానికి ప్రేరేపణ కల్పించిన వ్యక్తి పేరులో కూడ ఫజల్ అనే పదం ఉన్నందున దీనికి హిల్ఫుల్ ఫుజూల్ అని నామకరణం చేశారని పేర్కొన్నారు. మొత్తానికి ఫుజ్జార్ యుద్ధం తరువాత బహుశా ఈ యుద్ధంతోనే ప్రభావితులై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన జుబైర్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ మనస్సులోకూడ ఈ ప్రేరణ కల్గింది. కావున ఈ ప్రేరణను మరల ప్రారంభించారు. ఈ ప్రేరణ వలన కొన్ని ఖురైష్ తెగల ప్రతినిధులు అబ్దుల్లాహ్ బిన్ జుద్ఆన్ ఇంట్లో సమావేశమయ్యారు. అక్కడ అబ్దుల్లాహ్ బిన్ జుద్ఆన్ వారికి ఒక విందును ఏర్పాటు చేశాడు. ఆ తరువాత అందరు ఏకాభిప్రాయానికి వచ్చి మనం ఇకపై ఎల్లప్పుదు అన్యాయాన్ని అడ్డుకుందాం, పీడితులకు సహాయం చేద్దాం అని ప్రమాణాలు చేశారు. ఈ ప్రమాణాలలో పాల్గొన్నవారిలో బనూ హాషిమ్, బనూ ముత్తలిబ్, బనూ అసద్, బనూ జుహైరహ్, మనూ తైమీమ్ వారు గలరు. ఆం హజ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం ఆ సమయంలో అక్కడే ఉన్నారు. వారు (స) కూడ ఆ ప్రమాణంలో పాల్గొన్నారు. కావున హుజూర్ (స) ఒకసారి ప్రవక్తుత్వ కాలంలో ఇలా తెలిపారు. నేను అబ్దుల్లాహ్ బిన్ జుద్హాన్ ఇంట్లో ఒక ప్రమాణంలో పాల్గొన్నాను. నేడు ఇస్లాం కాలంలో కూడ ఎవరైన నన్ను ఆ కార్యానికి ఆహ్వానించినచో నేను వారి ఆహ్వానాన్ని స్వీకరించుతాను.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 104-105).

మరొక రచయిత హజ్రత్ అబూబకర్ రజి హిల్ఫుల్ ఫుజూల్‌లో భాగస్వామ్యం కావడంను గూర్చి ఇలా వ్రాసారు: ఆ సంస్థలో ఆం హజ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం కూడ పాల్గొన్నారు. హుజూర్ (స)తో పాటు హజ్రత్ అబూబకర్ రజి కూడ పాల్గొన్నారు. (సయ్యదినా సిద్ధీఖె అక్బర్ రజి కే షబ్ వ రోజు రచయిత ముహమ్మద్ హుజైఫా లాహోరి, పుట 19, మక్తబల్ హర్మయీన్ లాహోర్)

అవతరణ కంటే ముందు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో వారికి ఉన్నటు వంటి అనుబంధం మరియు స్నేహంను గూర్చి ఇలా తెలియజేయడం జరిగింది. ఇబ్నే ఇస్హాఖ్ మరియు ఇతరులు కూడ ఈ విషయాన్ని ఇలా పేర్కొన్నారు. హజ్రత్ అబూబకర్ రజి అవతరణకు పూర్వము కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నేహితుడే. వారి రజికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత, న్యాసం మరియు హుజూర్ (స) గారి పవిత్ర జీవినం, సుగుణాలను గూర్చి ముందు నుండే తెలుసు. మరొక కథనములో ఈ విధముగా గలదు. మూర్ఖత్వపు కాలంలో కూడ హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రులే. (అల్ బదాయతు వన్నిహాయతు సంపుటి 2, భాగం 3, బాబ్ జికర్ అవ్వల్ మన్ అస్లమా.... పుట 29,32, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

సీర స్సహాబలో ఈ విధముగా లిఖించబడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి అనగా హజ్రత్ అబూబకర్ రజికు బాల్యం నుండే ఒక ప్రత్యేక ప్రేమాభిమానాలు, గౌరవమర్యాధలు ఉండేవి. పైగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రులలో ఒకరు. వ్యాపారం నిమిత్తం చేయు ప్రయాణాలు కూడ అధికముగా వారు ఇరువురు కలిసి చేసేవారు.

(సీరస్సహాబ, సంపుటి 1, భాగం 1, పుట 56).

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు అవతరణ కంటే ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రుల పరిధిని గూర్చి తెల్పుచూ ఇలా వ్రాసారు. " అవరతణ కంటే ముందు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మిత్రుల పరిది చాలా తక్కువగా ఉండేది. వాస్తవానికి చూసినచో ప్రారంభం నుండే హుజూర్ (స) స్వభావం ఒంటరి తనాన్నే కోరుకునేది. హుజూర్ (స) తమ జీవితంలో ఏ దశలో కూడ మక్కా యొక్క సాధారణ సొసైటీలతో ఎక్కువగా కలవిడిగా ఉండలేదు. కాని కొందరితో మాత్రం హుజూర్ (స)కు స్నేహం ఉండేది. వారిలో ప్రత్యేకించి హజ్రత్ అబూబకర్ రజి అనగా అబ్దుల్లాహ్ బిన్ అబూ ఖుహఫా ఉన్నారు. వీరు రజి ఖురైషుల ఉన్నతమైన కుటుంబానికి చెందినవారు. పైగా తమ మంచితనం, తెలివి తేటలు వలన జాతిలో చాలా గౌరవ మర్యాధలు పొందేవారు. రెండవ స్థానంలో హకీమ్ బిన్ హిజామ్ ఉన్నారు. వీరు హజ్రత్ ఖదీజా రజిసోదరుడి కుమారుడు. ఇతడు కూడ చాలా మంచి స్వభావం గల వ్యక్తి. ప్రారంభంలో ఇతడు ఇస్లాంను స్వీకరించలేదు. కాని ఆ స్థితిలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమాభిమానాలు మరియు స్వచ్ఛతను కల్గియుండేవారు. చివరికి వారి సత్యస్వభావం వారిని ఇస్లాం వైపు మళ్ళించింది. ఆ తరువాత జైద్ బిన్ అమర్‌తో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అనుబంధం ఉండేది. ఇతడు కూడ హజ్రత్ ఉమర్ రజికు సమీప బంధువు. పైగా మూర్ఖత్వపు కాలంలోనే అన్యారాధన నుండి దూరం ఉన్నవారిలో ఇతడు కూడ ఒకడు. తనను తాను ఇబ్రాహీం ధర్మము వైపు సూచించుకునేవారు. కాని ఇతడు ఇస్లాం ధర్మము ప్రారంభం కాక ముందు మరణించాడు. (సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స) పుట 114)

మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటు వంటి అనుబంధీకులలో మొదటి స్థానంలో ఉన్నారు. మూర్ఖత్వపు కాలం నుండే హజ్రత్ అబూబకర్ రజి విగ్రహారాధన నుండి దూరంగా ఉండేవారు. ద్వేషించేవారు.

హజ్రత్ అబూబకర్ రజి మూర్ఖత్వపు కాలంలో ఎన్నడుకూడ విగ్రహారాధన చేయలేదు. ఏ విగ్రహం ముందు కూడ మోకరిల్లలేదు. కావున సీరత్ హల్బియాలో ఈ విధముగా గలదు. నిశ్చయముగా హజ్రత్ అబూబకర్ రజి ఎన్నడు ఏ విగ్రహం ముందు కూడ మోకరిల్లలేదు. అల్లామా ఇబ్నే జోజి హజ్రత్ అబూబకర్ రజిను మూర్ఖత్వపు కాలంలో విగ్రహాల ముందు ఆరాధన చేయుటకు తిరస్కరించిన వారిలో పేర్కొన్నారు. అనగా వారు రజి ఎన్నడు ఏ విగ్రహం వద్దకు వెళ్ళలేదు.

(సీరత్ హల్బియా, సంపుటి 1, బాబ్ జికర్ అవ్వలున్నాస్ ఈమాన్ పుట 384-385, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2002)

మూర్ఖత్వపు కాలంలో కూడ వారు రజి మధ్యాపానాన్ని ద్వేషించేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి మూర్ఖత్వపు కాలంలో మధ్యపానాన్ని తమపై నిషేధించుకున్నారు. వారు రజి మూర్ఖత్వపు కాలంలో గాని, ఇస్లాం కాలంలో గాని ఎన్నడు మధ్యంను సేవించలేదు.

(కంజుల్ ఆమాల్, భాగం 12, పుట 490, మనాకిబ్ అబూబకర్ హదీస్ 35609, మోఅస్సతు రిసాలతు 1985).

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల సమూహంలో హజ్రత్ అబూబకర్ రజిను మీరు మూర్ఖత్వపు కాలంలో ఎన్నడైనా మధ్యంను సేవించారా? అని అడుగగా, అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా సమాధానం ఇచ్చారు. అవూజు బిల్లాహి. నేను అల్లాహ్ శరణు కోరుచున్నాను. అందుకు కారణం ఏమిటని? అడుగగా, హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నేను నా గౌరవాన్ని కాపాడుకునేవాడిని. నా పవిత్రతను రక్షించుకునేవాడిని. ఎందుకనగా ఏ వ్యక్తి అయితే మధ్యం సేవించుతాడో అతడు తన గౌరవాన్ని, పవిత్రతను పోగోట్టుకుంటాడు. కథకుడు మరల ఇలా తెలిపాడు. ఈ విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరగా, హుజూర్ (స) ఇలా అన్నారు. సదఖ అబూబకరిన్ సదఖ అబూబక్రిన్ అనగా అబూబకర్ సత్యం పలికాడు. అబూబకర్ సత్యం పలికాడు. హుజూర్ (స) రెండు సార్లు పలికారు. (తారీఖుల్ ఖులఫా ల్లిసుయూతి, పుట 30 ఫసల్ కాన అబూబకర్ అఅఫ అన్నాసు ఫిల్ జాహిలియ్యతి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్రూత్ 1999).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 20 JAN 2022 Issue No. 3.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చి అనేక కథనాలు గలవు. కొన్ని విరణాత్మకముగా ఉన్నాయి. మరికొన్ని సంక్షిప్తముగా ఉన్నాయి. మొత్తానికి ఇక్కడ కూడ కొన్నింటిని ప్రస్తావించుతాను. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హుమా ఇలా తెలిపారు. నాకు తెలివి తేటలు వచ్చిన నాటి నుండి చూస్తున్నాను. నా తల్లి దండ్రులు ఈ ధర్మముపైనే అనగా ఇస్లాంపైనే ఉన్నారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి రాని రోజుంటూ ఏదియును లేదు. (సహి బుఖారిచ కితాబుల్ కఫాలతు బాబ్ జవార్ అబూబకర్ ఫి అహ్‌దిన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం వ అఖదహూ హదీస్ సంఖ్య 2297)

హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చిన అనేక కథనాలు ఈ విధముగా గలవు.

షరఅ జర్కానిలో హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు: ఒకరోజు హజ్రత్ అబూబకర్ రజి హకీమ్ బిన్ హజమ్ ఇంట్లో కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో వారి ఒక బానిస రాలు వచ్చింది. ఆపై ఇలా అన్నది. మీ మేనత్త ఖదీజా ఇలా తెలిపారు. వారి భర్త మూసా వలే ఒక ప్రవక్తగా పంపబడ్డారటా!. అది విని హజ్రత్ అబూబకర్ రజి నెమ్మదిగా అక్కడి నుండి వెళ్ళిపోయారు. అలా వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇస్లాంను స్వీకరించారు. (షఅ జార్కాని, అలా మవాహిబ్ లిద్దునియా సంపుటి 1, పుట 447–448, జికర్ అవ్వల్ మన్ ఆమన బిల్లాహి వ రసూలిహి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

సీరత్ ఇబ్నే హష్షామ్ విశ్లేషణ అర్రౌజుల్ అన్‌ఫ్‌లో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఒక దైవ స్వప్నాన్ని చూడడం మరియు ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చి ఈ విధముగా వ్రాసారు:. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణ కంటే ముందు హజ్రత్ అబూబకర్ రజి ఒక స్వప్నాన్ని చూశారు. వారు స్వప్నంలో చంద్రుడు మక్కాలో దిగడంను చూశారు. ఆపై ఆ చంద్రుడు ముక్కలు ముక్కలై మక్కా నగరపు వీధులలో ఇళ్ళలో పడిపోయాయి. ఆ చంద్రుని ఒక ముక్క ప్రతి ఇంట్లోకి వెళ్ళింది. ఆ తరువాత ఆ ముక్కలన్ని అబూబకర్ రజి ఒడిలోకి చేరి కలిసిపోయి నిండు చంద్రునిగా మారిపోయాయి. హజ్రత్ అబూబకర్ రజి కొంత మంది గ్రంథం పొందిన ఉలమాలకు ఈ స్వప్నాన్ని గూర్చి తెలియజేయగా, వారు దానికి అర్థంను ఈ విధముగా తెలిపారు. ఏ ప్రవక్త కోసం ఎదురు చూడడం జరుగుతుందో ఆ ప్రవక్త అవతరించే సమయం సమీపిస్తున్నది. మీరు ఆ ప్రవక్తను అనుసరిస్తారు. ఈ కారణం చేత ప్రజలలో మీరు అందరి కంటే అదృష్టవంతులుగా నిలుస్తారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజికు ఇస్లాం సందేశాన్ని అందించగా, వారు క్షణం పాటు ఆలస్యం చేయలేదు. (అర్రోజుల్ అనఫ్ ఫి తఫ్సీరు సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 431, ఇస్లాం అబూబకర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

సుబుల్ హుదా లో హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు అంశంను గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. కఅబ్ ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్ ఇస్లాంను స్వీకరించుటకు గల కారణం ఆకాశం నుండి అవతరించునట్టి దైవవాణి. దీనిని గూర్చి వివరణ ఇలా గలదు. హజ్రత్ అబూబకర్ రజి సిరియాకు వ్యాపారం కొరకు వెళ్ళారు. అక్కడ వారు ఒక స్వప్నాన్ని చూశారు. ఆ స్వప్నాన్ని బహీరే రాహిబ్‌కు తెలిపారరు. ఆ బహీరే రాహిబ్ నీవు ఏ ప్రాంతానికి చెందిన వాడవు? అని అడిగాడు. వారు రజి నేను మక్కాకు చెందిన వాడను అని సమాధానం ఇచ్చారు. మక్కాలోని ఏ తెగకు చెందిన వాడవు ? అని మరల ప్రశ్నించాడు. అందుకు వారు రజిఖురైష్ తెగకు చెందిన వాడిని అని సమాధానం ఇచ్చారు. నీవు ఏమి చేస్తావు? అని మరల అడిగాడు. వ్యాపారం చేస్తాను అని వారు రజి సమాధానం ఇచ్చారు. అప్పుడు బహీరే రాహిబ్ ఇలా అన్నాడు. ఒకవేళ అల్లాహ్ తాలా నీ స్వప్నాన్ని నిజం చేసి చూపినచో మీ జాతిలో నుండి ఒక ప్రవక్త అవతరించును.

నీవు ఆ ప్రవక్త జీవితంలో వారి మంత్రిగా పనిచేయుదురు, వారు (స) మృతి చెందిన తరువాత వారి ఖలీఫాగా బాధ్యతలు చేపట్టుదురు.

హజ్రత్ అబూబకర్ రజి ఆ విషయాన్ని గోప్యముగానే ఉంచారు. కొన్ని రోజుల తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అడిగారు. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు చేసిన ప్రకటనకు ఆధారం ఏమిటి? అని అడిగారు. ఇతర కథనాలలో ఎక్కడ కూడ ఆధారం అడిగినట్లు లేదు. కాని ఈ కథనములో గలదు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు సిరియాలో చూసిన ఆ స్వప్నమే ఇందుకు గొప్ప ఆధారం అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆలింగనం చేసుకున్నారు. హుజూర్ (స) కన్నుల మధ్య ముద్దు పెట్టారు. ఆపై ఇలా అన్నారు. మీరు అల్లాహ్ ప్రవక్తయే అని నేను సాక్ష్యమిస్తున్నాను అని పలికారు. (సబీలుల్ హుదా, సంపుటి 1, పుట 124, అల్ బాబ్ అత్తాసిఅ ఫమా అఖ్బర్ బిల్ అహబార్... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1993).

ఈ కథనములో హజ్రత్ అబూబకర్ రజి గారి ఒక స్వప్నంను గూర్చిన ప్రస్తావన గలదు. కాని దాని వివరణ అనగా ఆ స్వప్నంలో హజ్రత్ అబూబకర్ రజి ఏమి చూశారు అనేది ఇక్కడ పేర్కొనలేదు. కాని సీరత్ హల్బియా ద్వారా తెలియునదేమనగా, ఈ స్వప్నం కూడ హజ్రత్ అబూబకర్ రజి చూసిన చంద్రుడు ముక్కలు అయ్యే స్వప్నం వైపే సూచిస్తున్నది. ఇంతకు ముందే దానిని ప్రస్తావించడం జరిగింది. ముందుగానే తెలిపాను. ఇప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఆ స్వప్నంను గూర్చి బహీర రాహిబ్ ముందు ప్రస్తావించినట్లు గలదు.
(సీరతుల్ హల్బియాత్ సంపుటి 1, పుట 391, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2001)

మొత్తానికి ఈ ప్రస్తావనకు చెందిన మరికొన్ని కథనాలు కూడ గలవు. చరిత్ర కారులు వ్రాసారు. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించెదను.

---

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కాలములోని విషయమిది. ముహమ్మద్ అమీన్ ఖాలిద్ గారు జర్మనీ నుండి ఇట్లు వ్రాసిరి. నేటికి 45 సం॥ల పూర్వము నా యద ఎముకలో నొప్పి ఏర్పడెను. వివిధ వైద్యులతో చికిత్స చేయించితిని. అన్ని రకాల పరీక్షలు చేయించబడెను. కాని నొప్పిలో ఎలాంటి తగ్గుదల లేకుండెను. వైద్యులు కూడ విధిలేక నాకు చికిత్స లేదని చెప్పిరి. మిగిలి వున్న జీవితము ఈ నొప్పితోనే గడపమని సలహా ఇచ్చిరి. అప్పుడే 1980 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ హంబర్గ్ పర్యటనకు వచ్చిరి. స్వాగతం కొరకు నేను కూడ వరుసలో నిలబడితిని. కరచాలనం చేస్తూ నేను నా బాధను తెలిపి, దీనికి చికిత్స లేదని, ఈ నొప్పితో నాకు మోక్షము లభించదని వైద్యులు చెప్పిన విషయము కూడ తెలిపితిని. బదులుగా హుజూర్ ఎంతో వైభవంగా ఇట్లనిరి. ఆరోగ్యము లభించదని ఎవరన్నారు. అనంతరం హుజూర్ (రహ్మ) నా చొక్కా గుండిని స్వహస్తాలతో విప్పి, నా యదపై గుండ్రము గీసి ఇక్కడ నొప్పి అవుతుందా అని అడిగిరి. అవును హుజూర్ అని నేను సమాధానిమిచ్చితిని. బదులుగా హుజూర్ ఇట్లనిరి. మనము దుఆ చేయుదుము, స్వస్థత కలుగును. ఇన్‌షాఅల్లాహ్. బాధ పడకండి. అనంతరం అమీన్ గారిట్లు తెలిపిరి. ఈ సంఘటన జరిగి 35 సంవత్సరములు గడిచి పోయినవి. ఆ నాటి నుండి నేటి వరకు ఆ నొప్పి నాకు మరెప్పుడు కలుగలేదు.

శక్తితో తన ఉనికికి సత్యమైన సాక్ష్యము ఇస్తాడు
కనిపించని అతని ప్రత్యక్ష రూపం ఇదే

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz